ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
శుక్రవారం, ఫిబ్రవరి 21, 2025 | సంపుటి - 20 | సంచిక 144 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు




**కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?**


**పీసీసీ చీఫ్ బీ.మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ : కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడి యాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు

# ఎన్నికఏదైనా విజయం మనదే

**ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ**

**ఎన్‌డిఎ నేతలకు బిజెపి మధ్యాహ్న విందు**



న్యూఢిల్లీ : ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. 2లో

## ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన



**పవన్ కళ్యాణ్ వస్త్రధారణపై మోడీ ఆశ్చర్యం**

**హిమాలయాలకు వెళు తున్నారా అంటూ...సెటైర్లు**

**నవ్వులు పూయించిన మోడి వ్యాఖ్యలు**

# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

**ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**ఎన్‌డి పక్షాన పలువురు సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు**

**ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్**



దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు.



న్యూఢిల్లీ : ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. మిగతా 2లో

# రాజలింగమూర్తి హత్యకేసుపై ఫాస్ట్రాక్ కోర్టులో విచారిస్తాం

**దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల హస్తం**

**హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



హైదరాబాద్ : సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటా మని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. మిగతా 2లో

# ది క్రైమ్ న్యూస్" వార్తా కథనానికి స్పందన


తలాపుకు నీళ్ళున్నా తడందక తల్లడిల్లుతున్న మల్లాపూర్ రైతులు





తిమ్మాపూర్ (దిక్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లోని రైతులు పడుతున్న సాగునీటి సమస్యపై ది క్రైమ్ న్యూస్ లో "తలాపుకు నీళ్ళున్నా తడందక తల్లడిల్లుతున్న మల్లాపూర్ రైతులు" అనే శీర్షికతో వచ్చిన వార్తా కథనానికి గ్రామ మాజీ ఉప సర్పంచ్, బిఆర్ఎస్ నాయకుడు బుడిగే పర్శ రాములు గౌడ్ స్పందిచారు. సంభందిత అదికారులు గానీ, రైతు ప్రభుత్వమని చెప్పుకునే అధికార పార్టీకి చెందిన మిగతా 2లో

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

**కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు**

**శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు**

**నీటిపారుదల రంగాన్నిసర్వనాశనం చేశారు**

**బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్**



హైదరాబాద్ : ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. మిగతా 2లో

## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం



హైదరాబాద్ : యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శన లక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీ నారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ మిగతా 2లో

# జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే

**ప్రతి ఒక్కరూ ఇందుకోసం కృషి చేయాలి**

**నేషనల్ బయోడైవర్సిటీ సదస్సులో మంత్రి కొండా సురేఖ**



రంగారెడ్డి : దెబ్బతింటోన్న జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.. మన పర్యావరణం, నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. రంగారెడ్డి జిల్లా కన్హ శాంతి వనంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేసిన నేషనల్ బయోడైవర్సటీ కాన్ఫరెన్స్ - 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేషనల్ బయోడైవర్సటీ కాన్ఫరెన్స్ 20, 21, 22 తేదీలలో రంగారెడ్డిలో మూడు రోజుల పాటు జరగనుందన్నారు.

# ఎన్నిక ఏదైనా విజయం మనదే

ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏదైనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి.. రాజధాని అమరావతి పనులు స్థితిగతులను మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి అన్ని విధాలా తోడ్పాటు ఉంటుందని చెప్పగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు చెప్పినట్లు సమాచారం. ఓవైపు ఏపీలో కూటమి నేతల మధ్య విభేధాలు ఉన్నాయంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికగా ఈ విమర్శలకు ప్రధాని మోదీ చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. వేదికపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇద్దరితో చమత్కరించిన మోదీ మిగతా ఎన్డీయే నేతలతో పోలిస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో కూటమి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవనే విషయం స్పష్టమైంది.

# కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు

పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతుందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని, ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# రాజలింగమూర్తి హత్యా కేసుపై ఫాస్ట్రాక్ కోర్టులో విచారిస్తాం

బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

# స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

# ది క్రైమ్ న్యూస్" వార్తా కథనానికి స్పందన

నాయకులు గానీ గ్రామంలో సాగునీటికై గత కొన్ని రోజులుగా బాధిత రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోలేని తరుణంలో తమ ప్రభుత్వం అధికారంలో లేకున్నా రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల కోరిక మేరకు బుదవారం డి4కెనాల్ నుండి లోయకుంట చెరువుకు నీళ్ళను మళ్ళించేందుకు తన స్వంత ఖర్చుతో పైపులైను మార్గాన్ని బుధవారం ఏర్పాటు చేయించారు. పైపులైన్ వెళ్ళేందుకు మార్గానికై సంభందిత భూ యజమానులు పత్రి మల్లయ్య,పత్రి యాదగిరి,పత్రి శ్రీనివాస్ లతో మాట్లాడి జేసిబి సహాయంతో పైపులైను నిర్మాణాన్ని పూర్తి చేయించి బాదిత రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా చెరువులోకి నీళ్ళు రావడంతో చెరువును నింపేందుకు పైపులైన్ మార్గాన్ని ఏర్పాటు చేయించి రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడంలో కృషి చేసిన మాజీ ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ కు బాదిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో చెన్నాడి నరసింహా రెడ్డి,పత్రి మల్లయ్య,పత్రి యాదగిరి,బోళ్ళ కనకయ్య,బత్తిని రామచంద్రం, బత్తిని ప్రశాంత్,పాశం సంపత్,గోస్కుల భూమయ్య,ఇజ్జిగిరి హరీష్, బాదిత రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.



# ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన

న్యూఢిల్లీ : దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వేషధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్య పోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళు తున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సిఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రా ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. తొలుత గోవా సీఎం ప్రమోద్ సావంత్, ఆ తరువాత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ, ఆ తర్వాత మహారాష్ట్ర మరో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను పలకరించారు. ఆ తర్వాత ఫడ్నవీస్‌తో పాటు మిగతా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ.. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోదీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుక ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్.. రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోడీ పలకరించడం.. దానికి నవ్వుతూ పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చిన వీడియో వైరల్‌గా మారిపోయింది..అయితే, సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు ఆ వీడియోను షేర్ చేస్తూ.. అది పవన్ రేంజ్.. ప్రధాని మోడీ.. పవన్ కళ్యాణ్‌కు ఇచ్చే గౌరవం అంటూ కామెంట్లు పెడుతున్నారు.. ఇక, ప్రధాని-తన మధ్య జరిగిన చర్చను మీడియాకు వివరించారు పవన్ కళ్యాణ్.. కాషాయ దుస్తుల్లో వచ్చిన పవన్ కళ్యాణ్‌ను చూసి.. హిమాలయాలకు వెళ్తున్నారా? అని ప్రశ్నించారట ప్రధాని మోడీ.. దానికి ఇంకా సమయం ఉందంటూ సమాధానం ఇచ్చారట పవన్..

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

## ఎంపిక చేసిన బిజెపి అగ్ర నాయకత్వం

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువుదీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్ గుప్తా ను పార్టీ ఎంపిక చేసింది. దిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం. 2015లో దిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే అల్కాలంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో దిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా : మంత్రి జూపల్లి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్‌రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

# ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

## ఎ రేటెడ్ కంటెంట్ లేకుండా చూడాలని ఉత్తర్వులు

న్యూఢిల్లీ : 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఆల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నిళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# రాజలింగమూర్తి హత్య కేసుపై ప్రభుత్వ కీలక నిర్ణయం

అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కస్సుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా... బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.

# జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిందే

జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా ఈ జీవవైవిధ్య సదస్సు ఉపయోగపడుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, యువ సైంటిస్టులకు జీవ వైవిధ్యం కోసం పని చేయాలని మంత్రి సురేఖ కోరారు. తెలంగాణ ఎన్నో విధాలైన సహజమై ప్రాంతాలకు నెలవు, అడవులు, పచ్చిక బయళ్ళ, తడి నేలలు, వృక్షాలు, జంతువులు మన ప్రాంతంలో ఉన్నాయన్నారు. జీవవైవిధ్యం పర్యావరణ సమతుల్యతను సంరక్షించడం మన బాధ్యత? అందుకోసం సమిష్టి కృషి జరగాలన్నారు మంత్రి కొండా సురేఖ. ప్రపంచవ్యాప్తంగా మానవ తప్పిదం వల్ల మొక్కలు, జంతువులు అంతరించిపోయే దశలో ఉన్నాయని? అయితే, వాటి సంరక్షణ కోసం మానవులుగా మనమే కృషి చేయాలన్నారు. ఒక జాతి అంతరిస్తే దానిలోని జన్యుసంపద అంతరించినట్లే? జీవ వైవిధ్యపు నిజమైన విలువంతా జన్యువుల్లో నిక్షిప్తమై ఉంటుందని మంత్రి సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు, చాలా సంస్థలు జీవ వైవిధ్య సంరక్షణలోనూ దాన్ని ప్రతిభావవంతంగా వినియోగించడంలోనూ నిమగ్నమై ఉన్నాయని కొండా సురేఖ స్పష్టీకరణ చేశారు.

# అభివృద్ధి పనులే ప్రచార అస్త్రాలుగా
# నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డీ కాలనీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..... ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకుని ఆషామాషీగా కాకుండా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు తీసుకురావల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ పై ఉందని గుర్తు చేశారు.కుల మతాల పేరుతో ప్రతిపక్షాలు ఓట్ల రాజకీయాలు చేస్తుండగా మతాల పేరిట ఓట్లు అడగడం కాంగ్రెస్ పార్టీ విధానం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధే మంత్రంగా పాలనను సాగిస్తూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఉచిత బస్సు,అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీంతో అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దరఖాస్తుదారులందరికీ ఆర్థిక సహాయాలు అందిస్తూ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, పథకాల ద్వారా పేదప్రజలకు ఎల్వోసీలతో చేయూత నందిస్తున్నామని, సాంకేతిక కారణాలతో కొంత మందికి మాత్రమే రుణ మాఫీ డబ్బులు ఖాతాల్లో జమ కాలేదని, ఆ కొందరే ఇప్పుడు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు, పట్టభద్రులకు ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నరేందర్ రెడ్డి పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ....... ప్రభుత్వ అభివృద్ధి పనులే ఎన్నికల ప్రచారానికి అస్త్రాలని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి అందరం కలిసికట్టుగా బాధ్యతతో పనిచేయాలని ఎన్నికల్లో ఎవరైనా పార్టీకీ వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంగోని రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు రాచపల్లి సరిత, నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, ఎస్.కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, తమ్మనవేణి రమేశ్, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ఆశిక్ పాషా, తాజ్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో పట్టభద్రుల సన్నాహక సమావేశం

## • పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





ధర్మారం, ఫిబ్రవరి,19 ది క్రైమ్ న్యూస్): మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం రోజున ధర్మారం మండల కేంద్రంలో గౌతమి బుద్ధ పంక్షన్ హాల్ లో నిరహించిన పట్టభద్రుల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా పట్టబద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి.నరేందర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సంధర్భంగా కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, నరేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి 2 వ నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టాంద్రులను కోరారు బిజెపి నాయకులు ఓటు అడగడానికి వస్తే మా నియోజకవర్గానికి సంబంధించిన నేరెళ్లకు మంజూరైన నవోదయ పాఠశాలను బిజెపి ఎంపీ అరవింద్ తరలించక పోవాలని చూస్తున్నారని, ధర్మపురి ప్రాంతం అభివృద్ధి అవ్వడం ఎంపి అరవింద్ కు ఇష్టం లేదని బిజెపి నాయకులను ప్రశ్నించాలని అన్నారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. శుక్రవారం ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘంలో నిర్వహించే సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచార సమావేశంలో పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేస్తా అవకాశం ఇవ్వండి.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి20(ది క్రైమ్ న్యూస్): ఉన్న డబ్బును కాపాడు కోవడానికో ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీ గా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి ముందుకు వచ్చాను ఆశీర్వదించండి అని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక క్యాపిటల్ మ్యానుకు, కామన్ మ్యాన్ కు మధ్య జరుగుతుందని అన్నారు. కొంతమంది తాము సంపాదించిన కోట్లాది డబ్బుకు రక్షణ కల్పించడం కోసం రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేస్తున్నారని మరికొందరు సేవా దృక్పథంతో పోటీ చేస్తున్నారని అన్నారు పట్టభద్రులు ప్రజలు వాస్తవాలు గ్రహించి నిజాయితీపరుడికి సేవ గుణం ఉన్నవాడిని ఎన్నుకోవాలని కోరారు. సంపాదించిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ ఎన్నికలను కలుషితం చేస్తున్న అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సేవ లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు పలుకుతున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు మయమనే అభిప్రాయం ప్రజల్లో నాటు కోల్పోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. గత కరోనా సమయంలో ప్రవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్సీగా విజయం సాధిస్తే తనకు వచ్చే జీతాన్ని ప్రతినెల ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క అభివృద్ధి కోసం కేటాయించడం జరుగుతుందని దీనిని బాండ్ పేపర్లో రాసి ఇచ్చానని అన్నారు.స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన పోటీకి చిరునామాగా నేనున్నానని పట్టభద్రులు నమ్మకంతో గెలిపించాలని కోరారు. అనంతరం జమ్మికుంట రోడ్డు బస్టాండ్ కరీంనగర్ రోడ్డు లోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు బద్దుల రాజకుమార్, పా రెడ్డి రవీందర్ రెడ్డి, దాసరి కోటేశ్వర్ విన్సెంట్ జార్జ్, షాజు తామస్, మాడిశెట్టి ప్రసాద్, ఏనుగు మహిపాల్ రెడ్డి, తౌటం గోపాల్ విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకో....

## - స్వార్థం కోసం పార్టీలు కండువాలు మార్చే నీకు నాపై మాట్లాడే నైతిక హక్కు లేదు
## - మాజీ మేయర్ సునీల్ రావు పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 20(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ శేర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గుజరాత్ లో నాడు ఎమ్మెల్యే కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వీరిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్టేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి సునీల్ రావు పై ధ్వజమెత్తారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపియేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న వచ్చిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్లు నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ, పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు.టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాన సునీల్ రావు ఈరోజు బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పోల్చడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందని నీ దోర్ల సంగతి అవినీతి బాగోతం బహిర్గతం చేస్తే నువ్వు తట్టుకోలేవని హెచ్చరించారు.బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం కండువాలు మార్చే సునీల్ రావు గత 35 సంవత్సరాల నా రాజకీయ జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా భుజాన వేసుకున్న నేను ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా గానీ పార్టీని వీడకుండా నిబద్ధతతో పని చేశానని కన్నతల్లిలాంటి పార్టీని నమ్ముకున్నాను తప్ప నీలాగ పార్టీ అధికారం కోల్పోగానే ఎత్తేసి పోలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నన్ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని సునీల్ రావు గుర్తెరగాలని నికార్సైన కాంగ్రెస్ వాదిగా నిబద్ధత కలిగిన పార్టీ సైనికుడిగా నా రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్లోనే కొనసాగిందని కొనసాగుతుందని సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆగొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని పేర్కొన్నారు.ఖబర్దార్ సునీల్ రావు ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎండీ తాజ్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్,మామిడి సత్యనారాయణ రెడ్డి,బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్, అస్తపురం రమేష్,మ్యాకల నర్సయ్య,జూపాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్,సిరాజుద్దీన్, ఖమృద్దీన్,ఖలీల్,షైన్షా , భారీ,బషీర్,అమెర్, మాసూమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలను పరిశీలించిన రామగుండం సిపి ఎం.శ్రీనివాస్





**ముత్తారం.ఫిబ్రవరి.20.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని జిల్లాలపల్లి, ఖమ్మంపల్లి ఇసుక క్వారీలను రామగుండం సీపీ శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా క్వారీని సందర్శించి ఇసుకను అక్రమంగా రవాణా చేసే మార్గాల గురించి మైనింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో తనిఖీ చేసిన వాహనాల వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని సీపీ అన్నారు. ఇసుకను తరలించే లారీల సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని దానితో పాటు లారీ డ్రైవర్ల పై నిఘా ఉంచాలని సిపి అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించిన, ప్రోత్సహించిన అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇసుక రీచ్ ల గుత్తేదారులను, లారీ డ్రైవర్లను హెచ్చరించారు. సీపీ వెంట పెద్దపల్లి డిసిపి చేతన, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర, రామగుండం ఎసిపి మడత రమేష్,మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్సై నరేష్, మైనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో పట్టభద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ప్రచారం...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి20(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలిపించాలని కోరుతూ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కొత్తపల్లి మండల్ లోని ఇంచార్జ్ లు పంజల శ్రీధర్, పొన్నం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎలగందుల కమాన్ పూర్ చింతకుంట శాంతినగర్ మల్కాపూర్ లక్ష్మీపూర్ గ్రామంలో ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ అనేక సంవత్సరాలుగా పట్టబద్ధుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని ఒక రూపాయితో 9 నెలల పాటు నిరుద్యోగులకు గ్రూప్ కు సంబంధించిన పరీక్షలకు కోచింగ్ ఇప్పించడం జరిగిందని నిరుద్యోగుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నాడన అన్నారు. ప్రసన్న హరికృష్ణ తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలకు ప్రశ్నించే గొంతుకగా సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. కొంతమంది ఎమ్మెల్సీ అభ్యర్థుల విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటాలు నమ్మిమోసపోవద్దాన్నారు.

# డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం
## శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

# సంపాదకీయం

## సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం!

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుత÷–÷–పై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్స్ఛేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్స్ఛేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్స్ఛేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.

# పత్తి రైతులను నిండా ముంచిన అధికారులు



### టిఆర్ఎస్ పత్రాలతో బురిడీ కొట్టించిన సెక్రటరీలు

### ఏడుగురి సస్పెన్షన్‌తో బయటపడ్డ వైనం

### వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

హైదరాబాద్ : పంట ఏదైనా రైతులు చిత్తవుతున్నారు. పంటలు దండిగి పండించినా గిట్టుబాటు ధరలు లేకపోవడం, మోసపోవడం ఏటా షరామామూలుగా మారింది. ప్రధానంగా మార్కెట్ కమిటీలు, ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన మార్కెటింగ్ అధికారులు, దళారులతో కుమ్మక్కవుతున్నారు. లేని రైతుల పేరుతో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులనే బురిడీ కొట్టిస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు పత్తిని కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని కోట్లు వెనకేసుకున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీలకు భారీ మొత్తంలో ముట్టజెప్పారు. కొందరు సీసీఐ అధికారులు, రైతుసంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారులు ఎంక్వైరీ చేయగా, అక్రమాలు బయటపడ్డాయి. దీంతో ఏడుగురు మార్కెట్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కావడం రెండు శాఖల్లో సంచలనం సృష్టించింది.టీఆర్ పత్రాలు చేతిలో ఉండడంతో మార్కెట్ కార్యదర్శులు, దళారులతో కలిసి అక్రమాలకు తెరలేపారు. పత్తి రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొన్న దళారులు పత్తి క్వాలిటీ లేదని, గింజ పొడవు లేదని, మాయిశ్చర్ రావడం లేదని రకరకాల సాకులు చెప్పి క్వింటాల్ రూ.5 వేలు, ఆలోపే కొని సీసీఐకి రూ.7,121 చొప్పున అమ్ముకున్నారు. ఈక్రమంలో ఒక్కో క్వింటాల్‌కు రూ.2 వేల చొప్పున కోట్లు వెనకేసుకొని.. మార్కెట్ కార్యదర్శులకు కమిషన్ కింద లక్షల్లో ముట్టజెప్పారు. టీఆర్ పత్రాలపై పదే పదే అవే పట్టాదారు పాస్‌బుక్ నంబర్లు వేస్తే దొరికి పోయే ప్రమాదం ఉండడంతో ఏజెన్సీలోని పోడు, పట్టాబుక్‌లు లేని ఇతర భూముల్లో పత్తి పండించినట్టు చూపిస్తూ.. దందా కొనసాగించారు. ముఖ్యంగా ఏజెన్సీ భూములు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెట్ల పరిధిలో ఈ తరహా అక్రమాలు ఎక్కువగా జరిగినట్టు మార్కెటింగ్?శాఖ అధికారులు గుర్తించారు. రైతులు సీసీఐ ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పత్తిని విక్రయించాలం టే ముందుగా ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇందుకు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి.. తాను ఈ సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నది, ఎంత దిగుబడి వస్తున్నది వివరించాలి. దీనిని ధ్రువీకరించుకున్నాక సంబంధిత ఏఈవో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. అనంతరం సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే ముందు సంబంధిత ఏఈవో దగ్గరికి వెళ్తే రిజిస్ట్రేషన్? పత్రాలను ఇస్తారు. వాటిని మార్కెట్‌కు తెస్తేనే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తారు. కానీ ఈ విషయం తెలియని రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తున్నారు. ఇలాంటి వారు వేల మంది ఉండడంతో వీరికి టెంపరరీ రిజిస్ట్రేషన్( పత్రాలు జారీ చేసే అధికారాన్ని మార్కెట్ సెక్రటరీలకు మార్కెటింగ్‌శాఖ అప్పగించింది. ఇది దళారులకు వరంగా మారింది. టీఆర్ అక్రమాలపై సీసీఐ అధికారులతోపాటు కొందరు రైతు సంఘాల నేతలు ఫిర్యాదు చేయడంతో మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లాల్లో విచారణ చేశారు. ఆయా చోట్ల సీసీఐ కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్‌లో తేడాలను గుర్తించి నివేదిక పంపించారు. దీంతో ఆయా జిల్లాల్లో సెక్రటీరీలపై వేటు పడింది. ఆఫీసర్ల పాత్రపైనా ఆ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్టు తెలిసింది. మార్కెటింగ్‌శాఖ అధికారులు ఇచ్చిన ఆధారాలతో ఆయా చోట్ల పలువురు ఏఈవోలపైనా వేటు పడవచ్చనే చర్చ జరుగుతున్నది.

## వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

### స్పెషల్ టీమ్స్‌తో ఇంటి పన్నులకు యత్నం

కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వందశాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్లు చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్‌ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్‌అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు.ఇంటి పన్నులు డ్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్? టీమ్స్? ఏర్పాటు చేయనున్నారు. మార్చి 2వ వారం వరకు అధిక మొత్తంలో కలెక్షన్లు ఉన్న చోట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు టీమ్‌గా వెళ్లి కలెక్షన్ చేస్తారు. పన్నులు చెల్లించటం ద్వారానే గ్రామాల్లో వీధి దీపాలు (స్ట్రీట్? లైట్లు) శానిటేషన్‌ను సక్రమంగా చేపట్టడానికి వీలుంటుందని ప్రజలకు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పన్నులు చేయటానికి కార్యాచరణ రెడీ చేస్తున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక ఏడాదిలో ఇంటి పన్నులు చెల్లించాల్సింది రూ. 7.97 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ. 6. 17 లక్షలు మాత్రమే వసూల్ అయ్యాయి. నాన్ ట్యాక్స్‌ల కింద రూ. 2.71 కోట్లకు రూ. 2 కోట్లు వచ్చాయి. ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ. 8 .19 కోట్లు కలెక్ట్ అయ్యాయి. ఆర్థిక ఏడాది మరో 45 రోజులే మిగిలి ఉండటంతో మిగతా ట్యాక్స్ వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే స్పెషల్‌టీమ్స్‌ఏర్పాటు చేసి 100 శాతం పన్నులు వసూళ్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ కార్మికుల జీతాలు, ఇతర స్టాఫ్? జీతాలు, బ్లీచింగ్, ఆఫీసు నిర్వహణ, బోర్ మోటార్ల నిర్వహణ ఇంటి పన్నులపై ఆధారపడి ఉంటాయి. ఇంటి పన్నులు, నీటి కుళాయి బిల్లులు, నాన్ ట్యాక్స్‌ల లాంటి పన్నుల ద్వారానే పంచాయతీకి ఆదాయం వస్తుంటుంది. ఈ పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్ అయితేనే స్థానికంగా ఇబ్బందులు లేకుండా పాలన అందించటానికి వీలుంటుంది. పంచాయతీల్లో వసూళ్లు అయ్యే వివిధ రకాల పన్నులపై ఎప్పటికప్పుడు సంబంధిత బ్యాంక్ అకౌంట్లలో జమ చేసి ట్రెజరీ ద్వారా ఖర్చు చేస్తున్నారు. గతంలో ఏండ్ల తరబడి ఇంటి పన్నులు బకాయిలు ఉండేవి. కానీ పంచాయతీలకు సెక్రటరీల నియామకం తర్వాత అన్ని పంచాయతీల్లో 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టారు. ప్రతినెలా మండలాల వారీగా పన్నుల వసూళ్లపై రివ్యూ చేస్తున్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు పంచాయతీ నుంచి జారీ చేసేటప్పుడు సంబంధిత ఇంటి యజమాని పన్నులు పెండింగ్ లో లేకుండా చూస్తున్నారు.

## విహారయాత్ర విషాదాంతం

### ఈత కోసం తుంగభద్ర నదిలో దిగిన డాక్టర్ మృతి

హైదరాబాద్ : హైదరాబాద్‌కు చెందిన ఓ లేడీ డాక్టర్‌కు ఈతే ఆమె పాలిట మృత్యువుగా మారింది. కర్ణాటక రాష్ట్రంలోని హంపిలో ఈ ఘటన చోటుచేసుకుంది. హంపి వద్ద హైదరాబాద్‌కు చెందిన లేడీ డాక్టర్ మృతి తీవ్ర కలకలం రేపుతోంది. విహారయాత్రకు వెళ్లిన అనన్యరావు ఈత కోసం తుంగభద్ర నదిలో దూకారు. అయితే కాసేపటికే నీటి ప్రవాహంలో ఆమె కొట్టుకుపోయారు. రెండు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ట్రిప్‌కు వెళ్లారు డాక్టర్ అనన్య రావు. హంపిలోని ఓ రిసార్ట్‌లో స్నేహితులతో కలిసి స్టే చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత తుంగభద్ర నదిని చూసేందుకు వెళ్లిన సమయంలో ఆ నదిలో ఈతకొట్టాలని వారు భావించారు. ఈ క్రమంలో డాక్టర్ అనన్య రావు 25 అడుగుల ఎత్తు నుంచి కిందకు దూకారు. కాసేపు స్విమ్మింగ్ చేశారు. అయితే కొద్దిసేపటికే మరోవైపు నుంచి అలలు రావడంతో నీటి ప్రవాహంలో డాక్టర్ కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ఆమెను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తుంగభద్రలో అనన్యరావు దూకుతున్న దృశ్యాలను స్నేహితులు వీడియో తీశారు. రెండు నిమిషాల పాటు స్విమ్మింగ్ చేయగా.. ఆ సమయంలో వ్యతిరేక దిశలో అలలు రావడంతోనే లేడీ డాక్టర్ కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు స్నేహితులు. వెంటనే వారు అక్కడకు చేరుకుని దాదాపు మూడు గంటల పాటు తుంగభద్ర నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అనన్యరావు మృతదేహాన్ని బయటకు తీశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ కుమార్తె అనన్యరావు. ఆమె కూడా డాక్టర్ చదవు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసి విహారయత్రకు వెళ్లిన అనన్యరావు ప్రాణాలు కోల్పోయింది. కుమార్తె మృతి సమాచారం తెలుసుకున్న అనన్యరావు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.


## ద్వారంపూడిలో అతిపెద్ద ఆదియోగి విగ్రహం

### కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు

రాజమండ్రి : తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహం ఏర్పాటయ్యింది. 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో ఉన్న ఆదియోగి విగ్రహ నమూనా ఆధారంగా అచ్చం అలాంటి విగ్రహాన్నే ద్వారపూడిలో ఏర్పాటు చేశారు. కోయంబత్తూరులో ఉన్న విగ్రహం 112 అడుగుల ఎత్తు, 82 అడుగుల వెడల్పులో ఉంటుంది. అదే నమూనాను బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తిగా సిమెంట్ తో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపేట మండలానికి చెందిన ఈ ద్వారపూడి.. రాజమహేంద్రవరం నుంచి 20 కిలోమీటర్లు, అనపర్తికి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.

## శివుడికి పంచామృత అభిషేకకం శ్రేష్టం

శ్రీశైలం : పరమశివునికి అత్యంత పవిత్రమైన పండుగలలో శివరాత్రి ప్రధానమైనది. ఈ పండుగ భక్తులకు ఎంతో విశిష్టమైనది. ఈ పర్వదినాన శివుని ఆరాధించడం, శివలింగానికి పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని నమ్ముతారు. ఈ సమయంలో శివలింగానికి అనేక పదార్థాలు సమర్పిస్తారు. వాటిలో పాలు ముఖ్యమైనవి. కొన్ని ప్రాంతాలలో పంచామృతంతో అభిషేకం చేస్తారు. పంచామృతం అంటే పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర కలిపిన మిశ్రమం. మహాశివరాత్రి పూజలో భక్తి, శ్రద్ధ ముఖ్యమైనవి. శివునికి ప్రీతికరమైన పదార్థాలను సమర్పించి ఆయనను ప్రార్థించడం వల్ల మనోభీష్టాలు నెరవేరుతాయి. రాగి చెంబులో పాలు పోయకూడదనే నియమం గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పూజ చేయడం మంచిది. భక్తితో శివుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఏదైనా సందేహం ఉంటే పూజారులు లేదా పెద్దల సలహా తీసుకోవడం మంచిది. అయితే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.పాలు వస్తువులలోని నెగటివ్ ఎనర్జీని తొలగిస్తాయని నమ్మకం. అలాగే పాలు దాదాపు ప్రతి పూజలోనూ ఉపయోగిస్తారు. పాలు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. రాగి ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ రాగికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కొన్ని పదార్థాలతో రాగి చర్య జరుపుతుంది. పాలు ఏ వస్తువు నుండైనా నెగటివ్ ఎనర్జీని గ్రహిస్తాయి. రాగి చెంబు చుట్టూ ఏదైనా అశుద్ధం ఉంటే రాగి చెంబులో పాలు పోసినప్పుడు ఆ అశుద్ధం పాలతో కలిసిపోతుంది. దీనివల్ల పాలు అపవిత్రమవుతాయి. అలాంటి పాలను శివలింగానికి సమర్పించడం మంచిది కాదు. శివునికి సమర్పించే పాలు స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. అందుకే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదు. హాశివరాత్రి రోజున శివుడిని భక్తితో పూజించడం వల్ల ఆయన అనుగ్రహం పొందవచ్చు. శివలింగానికి స్వచ్ఛమైన పాలతో అభిషేకం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారు. అయితే రాగి చెంబులో పాలు పోసి అభిషేకం చేయకూడదు.



ఆధ్యాత్మికం

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పెండింగ్ ఆస్తి పన్ను గడువు లోగా వసూలు చేయాలి
- నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపులు చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

# యూరియా కొరత లేకుండా చూస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 20, (ది క్రైమ్ న్యూస్):** రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా చూస్తామని, బోనస్ డబ్బులు కూడా సాధ్యమైనంత త్వరగా రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం జైన గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ద అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులతో కలిసి సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి మండలం జైన గ్రామంలో యూరియా నిల్వలు సరిపడ లేక పంట సాగుకు కొంత ఇబ్బందికి జరుగుతుందని రైతులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ, మరియు డైరెక్టర్, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ధర్మపురి నియోజక వర్గంలోని 12 సహకార సంఘాలకు సరిపడ యూరియాను పంపించాలని కోరడం జరిగిందని, వారు కూడా వెంటనే స్పందించి ఈ రోజు రాత్రి వరకు యూరియాను పంపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, రైతులు ఎలాంటి అందోళన పడాల్సిన అవసరం లేదని విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గత ఏడాది కంటే ఈ సారి కొంత రైతులు ఎక్కువ యూరియాను వాడటం జరుగుతుందని, ఇతర పంటల వైపు కూడా రైతులు మొగ్గ చూపడంతో కొత్త యూరియా వాడకం ఎక్కువగా అవ్వడం జరిగిందని, అయినప్పటికీ రైతులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులతో మాట్లాడి యూరియాను పంపిస్తామని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. వడ్ల కొనుగోలు కూడా ఎక్కడ కట్టింగ్ లేకుండా పూర్తి చేయడం జరిగిందని, కానీ గత పాలకులు మాత్రం రైతులను మిలర్లతో మాట్లాడుకోండి అని వ్యగంగా సమాధానం చెప్పడం జరిగిందని, కానీ మేము అలా కాకుండా సమస్య ఉంది అని తెలిసిన వెంటనే సొసైటి వద్దకు వచ్చి రైతులతో మాట్లాడటం జరిగిందని లక్ష్మణ్ కుమార్ వివరించారు. అదే విధంగా బొనస్ డబ్బులు కూడా కొంత మంది రైతులకు రాలేదు అని చెప్పడం జరిగిందని, రైతులకు పూర్తిగా మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, బోనస్ కూడా సాధ్యమంత త్వరలో రైతులకు అందేలా చూస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు అందాలి

- పౌష్టికాహార సరుకులు అంగన్వాడీలకు రెగ్యులర్గా సరఫరా చేయాలి
- మానసిక వైకల్యం గల పిల్లలను మనో చైతన్య పాఠశాలలో చేర్పించాలి - ప్రీ స్కూల్లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి - రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** మహిళలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పైసంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్ కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార సరుకులను రెగ్యులర్ గా పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. న్యూట్రిషన్ కు సంబంధించి వాస్తవిక పరిస్థితులు నమోదు చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని , పోషక లోపంతో బాధపడే పిల్లలకు బాల అమృత్ ప్లేస్ లో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతినెల పిల్లల బరువు చెక్ చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ సూచించారు. మానసిక వైకల్యం గల పిల్లలను ముందుగానే గుర్తించి వారిని మనో చైతన్య పాఠశాలలో జాయిన్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో క్రోనిక్ వ్యాధులు గుర్తించిన 14 మందికి జిల్లా వైద్యా శాఖ ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ , సిడిపిఓ అలేఖ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు



**ఎండపల్లి, ఫిబ్రవరి20(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (పీ ఎస్ ఆర్) గురువారం పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. అనంతరం మృతుల చిత్ర పటాల వద్ద అనుచరులతో కలిసి నివాళి అర్పించారు. పాత గూడూర్ గ్రామానికి చెందిన ఉప్పమల్ల రాజేశం ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గొడిశాలపెట గ్రామానికి చెందిన యువరైతు ముస్కు రాజెంధరెడ్డి కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పాషిగాం గ్రామానికి చెందిన రాజవ్వ ఇటీవల మృతి చెందగా పీ ఎస్ ఆర్ వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎలుక రాజు ,గెల్లు శేఖర్, చక్రపాణి, గోపు పోచయ్య, లక్కాకుల శ్రీనివాస్, రంగు తిరుపతి, జాడి రాజేశం, రాందేనీ కోటయ్య, విలాస్, అఖిల్, గోపతి నరేష్, మల్లేష్, రాజేందర్ రెడ్డి, సలీం, అజిత్ రేణు తదితరులు ఉన్నారు.

## సకాలంలో ట్రేడ్ లైసెన్సు రుసుం చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించండి

**- జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రుసుం వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి అపరాధ రుసుంతో సహా ట్రేడ్ లైసెన్స్ రుసుం మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సదరు వ్యాపారులపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి లైసెన్స్ ఫీ కూడా మార్చి 31 లోపు చెల్లించనట్లయితే ఏప్రిల్ 1, నుండి 25 శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా ట్రేడ్ లైసెన్స్ పొందాలనుకున్న వారు , రెన్యువల్ చేసుకోదలచిన వారు మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గది కొలతలు నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. తప్పుడు కొలతలు నమోదు చేసినట్లు తనిఖీలో గుర్తిస్తే 25 రెట్ల పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. కొలతల్లో మార్పు అవసరమైనట్లయితే నగర పాలక సంస్థ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నగదు చెల్లింపులు లేకుండా ఆన్ లైన్ విధానం లోనే ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి వచ్చే ఫేక్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి పూర్తి వివరాలు కావలసిన వారు నగర పాలక సంస్థ కార్యాలయంలోని పారిశుధ్య విభాగంలో సంబందిత అధికారిని స్వయంగా లేదా ఫోన్ నెం. 9966626680 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మపురి, ఫిబ్రవరి 20, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణంలోని పలు మృతుల కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ధర్మపురి పట్టణానికి చెందిన నందగిరి ప్రమీలమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అనంతరం పట్టణానికి చెందిన సిరుపతి రాజన్న ప్రముఖ వ్యాపార వేత్త ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ప్రభుత్వ విప్తో పాటుమండలకాంగ్రెస్పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఎన్నికలు గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి కె నరేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.జిల్లా అధ్యక్షునిగా ఎన్ దివ్య దర్శన్ రావు ఎంపీడీవో సుల్తానాబాద్, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్ ఎంపీడీవో పెద్దపల్లి, కోశాధికారిగా ఎం సురేష్ ఎంపీడీవో ముత్తారం,ఉపాధ్యక్షులుగా బి శైలజ ఎంపీడీవో రామగిరి, ప్రచార కార్యదర్శిగా జి తిరుపతి ఎంపీడీవో ఓదెల, అసోసియేట్ సెక్రటరీగా రామ్మోహనాచారి ఎంపీడీవో పాలకుర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వై భాస్కరరావు ఎంపీడీవో ఎలిగేడు, ఐ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ధర్మారం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ముఖ్య కార్యనిర్వాణాధికారి, ఎన్నికల అధికారి కె. నరేందర్ తెలిపారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి

## • జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ యూఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఎల్ డి ఎం వెంకటేష్, సీఐ ప్రవీణ్ కుమార్, ఈడిఎమ్ కవిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేటి బచావో బేటి పడావో వారోత్సవాలు




**ధర్మపురి, ఫిబ్రవరి 20, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న , మహిళా సాధికారత బృందం బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాల వారోత్సవాలలో భాగంగా ధర్మపురి మండల్ తిమ్మాపూర్ మరియు ధమ్మన్నపేట అంగన్వాడీ సెంటర్ లలో పీసీ. పిఎన్డీటీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది గౌతమి జెండర్ స్పెషలిస్ట్ హాజరై మాట్లాదారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని అదే విధంగా బాలికలను బాలురతోపాటు సమానంగా పోషించాలని తల్లిదండ్రులు పిల్లల యొక్క ఆరోగ్యం మరియు చదువు పై శ్రద్ధ వహించి పిల్లలు క్రమశిక్షణతో ఎదిగే విధంగా చూసుకోవాలని వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాన్ని అడ్డుకోవాలని ఒక బాల్య వివాహం చేయడం ద్వారా బాలిక తనకున్న హక్కులను కోల్పోతుందని వివరించారు. అంతే కాకుండా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ శక్తి, మహిళా సాధికారత, సఖి కేంద్రం 181, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి కేంద్రం 181 సైబర్ క్రైమ్ 1930 వివిధ రకాల సేవలను గురించి వాటి ఆవశ్యకత గురించి వారు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీలిమ సూపర్వైజర్, కుసుమ సూపర్వైజర్, సత్య గంగు, ఎంపిహెచెఫ్ ఏ ఎన్ ఎం లు, ఆశలు మహిళా సాధికారత కేంద్రం టీమ్ గౌతమి జెండర్ స్పెషలిస్ట్, బాలల పరిరక్షక విభాగం కౌన్సిలర్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు, గర్భిణి స్త్రీలు, మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న రామగుండం భాజపా



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు ఉదయం స్థానిక 11ఏ మైన్ మీద బి ఎం ఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ గేట్ మీటింగ్లో పాల్గొన్న 400 మందికి పైగా యువ ఇంజనీర్లను, కార్మికులను ఉద్దేశించి ఉద్దేశించి మాట్లాడుతూ వాజ్ పేయి ఆధ్వర్యంలో కాయలపడ్డ సింగరేణి పరిశ్రమకు 750 కోట్ల మారిటోరియం విధించి సింగరేణి సంస్థను కాపాడడం జరిగిందని ఆ విధంగా కాపాడబడిన సింగరేణి సంస్థను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం గత 11ఏళ్లుగా అనేక రకమైన సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలోకి తీసుకురావడమే కాకుండా కార్మికులందరికీ అత్యధిక డివిడెంట్ అందేలా చేయడం జరిగిందని తెలంగాణ రీ ఆర్గనైజేషన్ ఆక్ట్ ప్రకారం ఇక్కడ ఎన్టిపిసి ఎక్స్టెన్షన్ ప్లాంట్ ఎఫ్సిఐ సంస్థ పునరుద్ధరణ సింగరేణి సంస్థకు కావలసిన పర్యావరణ అనుమతులను వెంటవెంటనే మంజూరు చేయడం కొత్త ప్రాజెక్టుల ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారం ఎనలేనిగా ఉన్నదని తెలియజేస్తూ నూతనంగా ప్రకటించిన 12 లక్షల టాక్స్ బెనిఫిట్ కార్మికుల ఆర్థికంగా ఎంతో ఊరటను ఇచ్చే అంశమని తెలియజేయడం జరిగింది. వారందరూ కూడా గత 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన పట్ల ఎంతో ఆశాజనకంగా ఉంటూ దేశాభివృద్ధిలో తాము కూడా పాలుపంచుకుంటామని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి గెలుపుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మోడీ పాలనకు మరింత బలాన్ని ఇస్తామని తెలియజేయడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య గారు, సతీష్ యాదవ్, సారంగపాణి, కర్రవుల మహేష్.. కోటయ్య. దొంతుల కుమారస్వామి. భాజపా నాయకులు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ పెద్దపల్లి రవీందర్, సులవ లక్ష్మి నరసయ్య, నవీన్ గౌడ్, ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ - ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

## • కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దళితుల అభివృద్ధి కొరకు ప్రకటించిన చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కెవిపిఎస్ పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం మొదుంపల్లి శ్రావణ్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం ధ్వరా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12లక్షలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని కోరారు. నేటికీ విది విధానాలు ప్రకటించక పోవడంతో అమలు చేస్తారా లేదా అనే అనుమానాలు కలుగు తున్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలాయ్యే స్కీమ్ ల ఊసే లేదన్నారు. సంవత్సర కాలంగా ఏ ఒక్కరికి ఇలాంటి పథకాలు అందలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ లు 18%పెంచుతామని వాగ్దానం ఏమైనదని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు 6 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. విద్యాజ్యోతి పథకం ధ్వరా 10 పాసతే 10వేలు ఇంటర్ పాసయితే 15వేలు డిగ్రీ పాసయితే 25వేలు పీజీ పాసయితే 1లక్ష ఎంఫిల్ పీహెచ్డీ పాసయితే 5లక్షల ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సంఘతేమిటని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న అసైండ్ భూములు తిరిగి ఎపుడు ఇస్తారని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్అమలు పైన త్వరలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, సిఐటియు నాయకులు సిపెల్లి రవీందర్, నాయకులు గద్దల శేఖర్, రాజు,ఇమ్రాన్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు బేషరతుగా అమరవాది మీడియా ముందు క్షమాపణ చెప్పాలి రమేష్ గుప్తా

## - ఆత్మ గౌరవం దెబ్బతినేలా వాక్యాలు చేయడం తగదు...




**ఎండపల్లి, ఫిబ్రవరి20(ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర అధ్యక్ష పదవికి గత పదేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా పదవులో కొనసాగుతు రాష్ట్ర ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతిస్తున్నాడని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గుప్త అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల డి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్యవైశ్య మహాసభ బైలా ప్రకారం ప్రతి రెండు ఏళ్లకు ఒకసారి ఎన్నికల నిర్వహించవాల్సి ఉందని కానీ గత పదేళ్లుగా ఏకపక్ష నిర్ణయంతో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ కొనసాగుతు ఓ సభలో ఆర్యవైశ్య జాతిని వెదవలు అంటూ పేద ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవాన్ని మనోభావాలను దెబ్బతీశాడని మీడియా ముందు ఆర్యవైశ్య జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 1లక్ష 60వేల ఆర్యవైశ్య సభ్యులు ఉండగా కేవలం ఆయన స్వార్థం కోసం అయనకు అనుకూలంగా ఉన్నా 11వందల మందికి మాత్రమే సభ్యత్వం ఇచ్చి పబ్బం గాడిపడని మండిపడ్డారు. ఉప్పల్ బగాయత్ లో ఆర్యవైశ్య మహాసభకు కేటాయించిన 5ఎకరాలను కాజేయాలనీ ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. స్థలం కావలని ఏ రోజు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన దాకాలలు లేవని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద ఆర్యవైశ్య బిడ్డలకు న్యాయం జరగాలంటే మహాసభ ద్వారా అభివృద్ధి జరిగే విధంగా చూడాలని కోరిన, అయన చేసిన అవినీతి అక్రమాలను ఎత్తిచూపిన, ఆయన అనుచరులతో దాడులు చేపించడంలో వెనకడని తీవ్రవాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియమ నిబంధనలతో ఒక లక్ష అరవై వేల మందికి సభ్యత్వం ఇచ్చి ఎన్నికలు నిర్వహిచాలని డిమాండ్ చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది

## - బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లాకమలాపూర్ మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ఆయన కుమార్తె సుచిత్ర రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన సుచిత్ర రెడ్డి, పట్టభద్రుల ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా భీం పెల్లి గ్రామానికి చెందిన పట్టభద్రుల ఓటరైన ఎలిగం రాజు కూతురు భార్గవి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సుచిత్ర రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, తెలంగాణలో పట్టభద్రుల అభివృద్ధికి, విద్యావేత్తల హితాన్ని కాపాడేందుకు అంజిరెడ్డి విజయాన్ని సాధించాలన్నది మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ... తుమ్మ శోభన్ బాబు ఏలిమి మహాజన్ మహాజన్ భూపతి ప్రవీణ్ బండి కోటీశ్వర్ చలిక శీను మోకిడి ప్రసాద్ పుస్కూరి రాంబాబు చేరాల రాంబాబు చనుమల్ల సంజయ్ కుమార్ రావుల ఆకాష్ కడారి గణేష్ బుర్ర కుమారస్వామి చిట్టి సుందరయ్య పిట్టల సతీష్ గుర్రం సురేష్ రంజిత్ తోట రాంప్రసాద్ విక్రమ్ కట్కూరి శంకర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల పెరుగుదలపై కార్మికుల సంబరాలు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక తెలంగాణ చౌరస్తాలో గురువారం సింగరేణి ఓబీ కాంటాక్ట్ కార్మికులు సంబరాలు చేసుకున్నారు. ఉదయం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చౌరస్తాకు చేరుకున్న కాంట్రాక్ట్ కార్మికులు స్వీట్లు పంచారు. సింగరేణి రామగుండం 5వ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోని ఓవర్ బర్డర్ (మట్టి) తొలగింపు పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో రాష్ట్ర ఐటి మంత్రి డి.శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేందుకు కృషి చేశారు. ఇందుకుగాను కాంట్రాక్ట్ కార్మికులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రమంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్ బి.శంకర్ నాయక్, వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, మార్క రాజు, అనుము రాములు, లక్ష్మణరావు, బొల్లం రాజు, బొగ్గుల రాజు, మహమ్మద్ రఫీక్ పాష, తోట శ్రీనివాస్, రాకేం శ్రీనివాస్, కుమార్ నాయక్, రాజ్ కుమార్, తోట వేణు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



# గంజాయి రవాణా ముఠా అరెస్ట్

## రూ. 48,38,500 విలువైన గంజాయి స్వాధీనం, రెండు కార్లు సీజ్



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం 11ఎ గాని క్రాస్ రోడ్ వద్ద గురువారం గోదావరిఖని రెండవ పట్టణ పోలీసులు రెండు కార్లలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్‌ల ఆధ్వర్యంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు గుర్తుతెలియని వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రెండు కార్లను, గంజాయిని స్వాధీనం చేసుకుని, రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం 11ఎ క్రాస్ రోడ్ వద్ద రెండవ పట్టణ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అక్రమంగా రవాణా చేస్తున్న రెండు కార్లను, గుర్తుతెలియని నలుగురు వ్యక్తులను అదుపులోకి, తరలిస్తున్న 96,770 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఆరుగురు వ్యక్తులు కాగా అందులో ఇద్దరు వ్యక్తులు పరారయ్యారయ్యారు. పట్టుకున్న గంజాయి విలువ 48, 38,500 రూపాయల విలువ ఉంటుంది. ఇక రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లు సీజ్ చేసి, ఆరుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక పట్టుబడిన వారిలో 1, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా పట్టణానికి చెందిన ఉదయ్ వీర్ (32) తండ్రి పేరు జీతారామ్. 2, రాజస్థాన్ రాష్ట్రం ఎదల్పూర్ గ్రామానికి చెందిన రాజ్ లోథి సంజు (35) తండ్రి పేరు హరి సింగ్. 3, ఒడిస్సా రాష్ట్రం నందేపూర్ గ్రామానికి చెందిన కేశవ్ ఖరా (25) తండ్రి పేరు లకమన్ ఖరా. 4, ఒడిస్సా రాష్ట్రం బీజాపూర్ గ్రామానికి చెందిన సోమంత ఖోరా (50) తండ్రి పేరు సైరా సందురే. పరారీలో ఉన్న నిందితులు 5, సూరజ్ (వెర్నాకారు యజమాని). 6, చత్తీస్గడ్ రాష్ట్రాం జగదల్పూర్ గ్రామానికి చెందిన అర్జున్ భోరి. ఈ ఆరుగురు నిందితులు ముఠాగా ఏర్పడి చత్తీస్గడ్ రాష్ట్రంలోనీ జగదల్పూర్ నుండి మంథని మీదుగా మహారాష్ట్ర కు తరలించడం కొనసాగిస్తున్నారు ఇదే క్రమంలో గంజాయిని తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు మైన్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గంజాయి రహిత కమీషనరేట్ గా మార్చడానికి రామగుండం కమీషనరేట్ పోలీస్ విస్తృత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. గంజాయి అక్రమ రవాణాపై గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి, గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని, వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా



గంజాయిని పండించినా/ అమ్మినా అక్రమంగా రవాణా చేస్తున్నా, తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవడంతో పాటుగా తమ కుటుంబాలను మొత్తం ఇబ్బందులలోకి నేట్టేస్తున్నారని, అంతేకాక గంజాయి మత్తులో మరియు డబ్బుల కోరకు నేరాలు చేయడానికి సైతం వెనకాడటం లేదని తెలిపారు. ఇలా జరగకుండా ఉండాలంటే గంజాయి అనే మహమ్మారిని మనం అందరం కలిసి అంతం చేయాలని గంజాయి రహిత కమీషనరేట్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ రామగుండం, టాస్క్ ఫోర్స్ రామగుండం, గోదావరిఖని రెండవ పట్టణ పోలీసు సిబ్బందినీ సీపీ అబినందించారు.

## మహా శివరాత్రి సందర్బంగా ఎల్లంపల్లి

# ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలి

- బిజెపి నాయకులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ గోదావరినది వద్ద నిరసన ప్రదర్శన






**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** మహాశివరాత్రి ఈ నెల 26వ తేదీన ఉన్నప్పటికీ భక్తులు పుణ్య స్నానమచా రించడానికి గోదావరి నదిలో లో నీటి నిల్వలు ఉంచకపోవడంపై బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నది వద్ద బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో దాదాపుగా 3 లక్షల జనాభా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన పరిశ్రమలు అయినటువంటి సింగరేణి, ఎన్టీపీసీ, జెన్కో లాంటి ప్రధాన పరిశ్రమలు ఉన్నాయన్నారు. తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడటం విచారించవలసిన విషయమన్నారు. రాబోయే వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని కూడా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అందుకే భారతీయ జనతాపార్టీ పక్షాన నిరసన తెలుపు తున్నమ్మన్నారు. మహాశివ రాత్రి పండగ ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఇన్చార్జి కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ లు ఈ సమస్యపైన దృష్టి పెట్టకపోవడం సరి కాదన్నారు. దీనిపై వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటి గేట్లు తెరిచి నీటిని వదలాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు జనగామ సాగర్, కార్పొరేషన్ యువమోర్చా అధ్యక్షులు పెద్దపల్లి భాస్కర్ హిందూ భక్తులందరు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు

### -ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్



**ముత్తారం.ఫిబ్రవరి.20.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల ఎక్సైజ్ అధికారులు వరుస దాడులు నిర్వహిస్తున్నారు.నాటుసారా నిర్మూలనలో భాగంగా దాడులు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపాడు.గురువారం మండలంలోని లక్కారం, మచ్చుపేట గుట్టల్లో నాటుసారా తయారీకి ఉపయెగించే ముడి సరుకులు అయినా 200 లీటర్ల బెల్లం పానకంను గుర్తించి ధ్వంసం చేశారు. గ్రామాల్లో ఎవరైనా నాటుసారా తయారుచేసిన, విక్రయించిన చట్టపరంగా చర్యలు ఉంటాయని ఎస్సై సాయికుమర్ హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు రాజేందర్, రాజ్ కుమార్, నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్య ప్రతినిధుల పూజలు...

- దేశ రాజధాని ఢిల్లీకి రేఖా గుప్త ముఖ్యమంత్రి కావడం ఆర్యవైశ్యులకు గర్వకారణం

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి20(ది క్రైమ్ న్యూస్):** భారతదేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్త ప్రమాణ స్వీకార నేపథ్యంలో కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీకి ఆర్యవైశ్యురాలు రేఖ గుప్తా ముఖ్యమంత్రి కావడం ఆర్యవైశ్య జాతికే గర్వకారణం అన్నారు. సాధారణ ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన రేఖ గుప్తా విద్యార్థి రాజకీయాల నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం దాకా రాణించడం గొప్ప విషయమన్నారు. ఆర్యవైశు ్యరాలు రేఖ గుప్త కు ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి అవకాశం ఇచ్చిన బిజెపి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షులు రావి కంటి భాగ్యలక్ష్మి , యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కన్న సాయి , అయితసూరజ్ , చిట్టి మల్ల రాహుల్, కన్న రాజేష్, సంతోష్ రాజ్, సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్ , పబ్బజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో పెరిగిపోతున్న చెత్తాచెదారం



**వీణవంక ఫిబ్రవరి 20 (ది క్రైమ్ న్యూస్):** గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంతో పారిశుధ్య లోపానికి గురవుతుందని గ్రామానికి చెందిన బిఆర్ఎస్వీ సీనియర్ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పలుమార్లు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన డ్రైనేజీ పరిశుభ్రత శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మురికాలువలు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయని మురికినీటి నిలువ వలన దోమలు, ఈగలు, క్రిమి కిటకాలు పెరిగి సీజనల్ వ్యాధుల బారినపడి గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా వెంటనే ఉన్నతాధికారులు స్పందించి స్వచ్ఛత, పరిశుభ్రతకు నిదర్శనంగా పొతిరెడ్డిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుకోవడం జరిగింది.

## మహిళాలు స్వశక్తితో ఎదగాలి

- మహిళలు స్వయం ఉపాధి పొందాలి: లహరి డిజైనర్ సంధ్య





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 20:** మహిళలు స్వయం ఉపాధి పొందాలని లహరి డిజైనర్ బోటిక్(పెద్దపల్లి) ప్రొప్రైటర్ పోలు సంధ్య అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల లో ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎన్. ఎ.సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు.ఎవరు ఊహించని విధంగా గొప్ప ఆలోచనతో ఎన్ని కోట్లు ఉన్నా సరే ఎవరు ధైర్యం చేయలేని విధంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం అనే స్వచ్ఛంద సంస్థ నిర్మించి దాని ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అన్నదానాలు,ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాలు,ఆలయాలకు విరాళాలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఐనప్పటికీ తన గ్రామంలోని నిరుద్యోగ యువతుల కోసం,ఆడబిడ్డల కోసం వారు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా వారి కాళ్ల మీద వాళు నిలబడాలని తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి,ట్రైనర్‌కు వేతనాలు చెల్లిస్తూ శిక్షణ పూర్తయ్యి ఎన్. ఎ. సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందే వరకు కూడా ప్రతిరోజు భోజనం పెడుతూ,ఇంకా తన గ్రామంలోని మహిళలకు ఏదో చేయాలని పరితపిస్తున్న రేండ్ల దంపతులను ఈ సందర్భంగా అభినందించారు.కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తీసుకొని పరీక్షలు నిర్వహించి మహిళలకు విలువైన సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా మహిళలు తాము ఎంచుకున్న కుట్టుమిషన్ రంగంలో ఆర్థిక పరంగా రాణించడానికి అవకాశం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజామాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పివి రావు, రాష్ట్ర బీసీ మహిళ ఉపాధ్యక్షురాలు సరోజ,ఎన్.ఎ.సి కంస్ట్రక్టర్ సబితా, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్, కుట్టు మిషన్ ట్రైనర్లు శ్యామల స్వప్న, కవిత, శివ పటేల్, మహిళలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసమే షీ టీం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 20:** ప్రజల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో రామగిరి, బేగంపేట్ క్రాస్ రోడ్ లోని కాకతీయ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయిలకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ శ్రీధర్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

## - జమ్మికుంట సిఐ వరగంటి రవి..



**జమ్మికుంట ఫిబ్రవరి 20 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సును జమ్మికుంట బాలికల మరియు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగు తున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదక ద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే వారని కానీ నేడు యువతకు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మరణం జరుగుతుందని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని ఎం. హేమలత, బాలికల పాఠశాల హెచ్ఎం సుధాకర్ తో పాటు బాలుర పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని మండలానికి వెంటనే తహసిల్దారును నియమించాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 20:** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డిటి సురేష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో జరిగిన తహసిల్దార్ల బదిలీ ప్రక్రియలో మంథని తాసిల్దార్ బదిలీపై వెళ్ళినారు. 20 రోజులు గడుస్తున్న మంథనికి తాసిల్దార్ రావటం లేదని అన్నారు తాసిల్దార్ లేకపోవడంతో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు, రైతుల ధరణి సమస్యలు, మాటిగేషన్ రుణాలు, కల్యాణలక్ష్మి దరఖాస్తు విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహించే మంథని నియోజకవర్గ కేంద్రంలో తాసిల్దార్ లేకపోవడం విడ్డూరమని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మంథని కి పూర్తిస్థాయిలో తాసిల్దార్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి, ఇరుగురాల ప్రసాద్, ముత్యాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రౌండ్ చేయాలి

- మోడల్ ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి
- ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండ్ చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ ఉంటే విచారించి అర్హత మేరకు మంజూరు పత్రాలు సిద్ధం చేయాలని, మిగిలిన గ్రామాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను వెరిఫై చేసి ప్రభుత్వానికి వివరాలు అందించేందుకు రిపోర్టు ఫిబ్రవరి 27 నాటికి సిద్ధం చేయాలని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కింద లబ్ధిదారుల సొంత జాగాలో నూతన ఇంట్ల నిర్మాణం మాత్రమే చేయాలని, పాత ఇండ్లకు రిపేర్లు పరిగణలోకి తీసుకోవద్దని, నూతన ఇండ్ల నిర్మాణ సమయంలో జియో టాకింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మండల హెడ్ క్వార్టర్లలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి మండలంలోని లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా ఆ ఇంటి నిర్మాణం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, ఈ ఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డి.పి. ఓ . వీర బుచ్చయ్య, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీకి పట్టుబడ్డ ల్యాండ్ సర్వేయర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 20:** మంథని రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ. 17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు దీంతో బాధితుడు రూ. 3000 బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంథని పట్టణంలో చాలా రోజుల తర్వాత ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉద్యోగుల్లో ఒకసారిగా కలకలం రేగింది.

# మిషన్ భగిరథపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎన్ని ఇండ్లకు మిషన్ భగిరథ నీళ్ళు అందుతున్నాయి, ఎంత మంది ఆ నీటిని తాగుతున్నారనే వివరాలు సేకరించాలని, రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగిరథ నీళ్ళపై ప్రజలకు నమ్మకం కలిగేలా మిషన్ భగిరథ పైపులు లీకేజీ కాకుండా పరీక్షిస్తూ, నీళ్ళు వెళ్ళని చోట ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, మిషన్ భగీరథ ఎస్ఈ. కే.రాములు, ఈఈ జే.రామ్ కుమార్, ఎంపిడివో వరలక్ష్మీ, ఎంపీఓ కిరణ్ కుమార్, ఈఈ ఇంట్రా అంజన్ రావు, మిషన్ భగీరథ డిఈఈ ఇంట్రా, డిఈఈ ఎంబి గ్రిడ్, ఏఈఈ ఎంబి గ్రిడ్, ఎఈఈ ఎంబి ఇంట్రాలు పాల్గొన్నారు.



# ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంకు యువకులు

## - పత్తిపాక నుండి ఎన్నికైన ముప్పడి ఆదర్శ



**ధర్మారం, ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక సభ్యుడు ఆదర్శ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కు ఎన్నికయ్యారు నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఐదుగురు యువకులు ఎంపిక తిరువనంతపురం కేరళలో జరగబోయే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంకు ఫిబ్రవరి 21 నుండి 25 వరకు జరగబోయే ఐదు రోజుల కార్యక్రమంలో ఏమికైన యువకులు పాల్గొనడం జరుగుతుంది అందులో ఎంపికైన ధర్మారం మండలం నుండి పత్తిపాక గ్రామం నికి చెందిన యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ 963/2024 సభ్యుడు ముప్పిడి ఆదర్శ ను ఎంపిక చేయటం జరిగింది. చేసే కార్యక్రమాలు తో యూత్ సభ్యుడు ఎంపిక అవడం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేని మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు మరియు అధ్యక్షులు సోను ఉపాధ్యక్షులు ధీరాజ్ రిషి మరియు యువశక్తి యూత్ సభ్యులు మరియు పత్తిపాక గ్రామ ప్రజలు మరియు స్థానిక నాయకులు అదర్శ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన రామంచ మణి వర్ధన్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు వైకుంఠం, జేరిపోతుల సునీల్ ,అల్లాడి రఘు పెంట రాజు తదితరులు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# డీసీఎంను ఢీకొని యువజన కాంగ్రెస్ నాయకునికి గాయాలు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలోని తిరుమలప్పస్వామి ఆలయం వద్ద బుధవారం సాయంత్రం ఆగిఉన్న డిసిఎం వ్యానును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకునికి గాయలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....మండలంలోని రేణికుంటకు చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని కృష్ణ బాబు తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళుతున్న క్రమంలో గ్రామ శివారులోని కరీంనగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై తిరుమలప్పస్వామి ఆలయం వద్ద ఆగిఉన్న డిసిఎం వ్యానును అతివేగంగా ఢీకొనగా కృష్ణ బాబు తలకు, చేతులకు గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం 108వాహనం ద్వారా కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.కాగా ద్విచక్ర వాహనదారుడి అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

# సోనియమ్మ కుటీరం పేరుతో యువ క్రాంతి శిక్షణ

## - బునియది శిక్షణ సర్టిఫికెట్ అందుకున్న అజయ్ కుమార్



**ధర్మారం, ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోద అజయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో జరిగిన యువ క్రాంతి బునియది శిక్షణ శిబిరం లొ పాల్గొనీ సోనియమ్మ కుటిరం పేరుతో మూడు రోజులపాటు యువ క్రాంతి శిక్షణ శిబిరన్ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్యవర్యంలొ నిర్వహించగా శిక్షణ శిబిరం లొ ఇటీవల ధర్మపురి నియోజకవర్గం నుండి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన అశోద అజయ్ కుమార్ యువ క్రాంతి బునియది శిక్షణ సర్టిఫికెట్ అందుకోవటం జరిగిందనీ తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దన్యవాదాలు తెలిపారు రానున్నా రోజుల్లో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేయటం జరుగుతుంది అని అన్నారు.

# స్పోర్ట్స్

# కోహ్లీ తన ఫామ్‌ను తిరిగి పొందుతాడు

### భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప



భారత క్రికెట్ జట్టు ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీలో తమ ప్రయాణాన్ని బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ద్వారా ప్రారంభించనుంది. అయితే, ఈ టోర్నమెంట్‌కు ముందు భారత మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప విరాట్ కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ ఇటీవల కొంత ఇబ్బంది పడినప్పటికీ, అతను త్వరలోనే తన ఫామ్‌ను తిరిగి సాధిస్తాడని, ముఖ్యంగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే భారీ స్కోర్లు నమోదు చేస్తాడని ఊతప్ప విశ్వాసం వ్యక్తం చేశాడు. అతని అభిప్రాయం ప్రకారం, శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్‌లతో కలిసి కోహ్లీ భారత జట్టును బ్యాటింగ్‌లో ముందుండి నడిపిస్తాడని భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ వరకు ఆడాలని కోహ్లీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం."ఈ సంవత్సరం విరాట్ భారీగా స్కోరు చేస్తాడు, అతను త్వరలోనే పరుగుల మోత మోగించబోతున్నాడు" అని ఊతప్ప అన్నారు. "మనమందరం విరాట్ నుంచి రన్స్ చేయడం చూడటానికి అలవాటుపడ్డాం. అతని క్లాస్ అనేది ఓవర్‌నైట్‌గా నశించదని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. టెస్ట్ క్రికెట్‌లో విమర్శలు ఎదుర్కొంటున్న కోహ్లీ, ఛాంపియన్స్ ట్రోఫీలో తన అసలు రూపాన్ని తిరిగి తెచ్చుకుంటాడని ఉతప్ప ఆశాభావం వ్యక్తం చేశాడు.టోర్నమెంట్‌లో భారతదేశం మంచి అవకాశం ఉందని ఊతప్ప నమ్ముతున్నాడు. "ఇది రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చివరి ఐసిసి టోర్నమెంట్ కావొచ్చు. బహుశా రోహిత్-కోహ్లీ కలిసి ఆడే చివరి మ్యాచ్‌లు కూడా ఇవే కావచ్చు. కాబట్టి, వారు తమకు ఉన్న అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని భావిస్తారు" అని ఆయన అన్నారు. భారత్ ఈ టోర్నమెంట్‌లో బలమైన జట్టుగా కనిపిస్తున్నప్పటికీ, ప్రారంభ మ్యాచ్ అయిన బంగ్లాదేశ్‌తో పోరులో తక్కువ అంచనా వేయకూడదని ఊతప్ప హెచ్చరించాడు. "దుబాయ్‌లో చాలా రోజుల నుంచి వన్డే క్రికెట్ జరగలేదు. కాబట్టి రేపటి మ్యాచ్ ద్వారా జట్టు పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది" అని పేర్కొన్నాడు.మార్చి 23న పాకిస్తాన్‌తో జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం ఇప్పటికే ఆసక్తి పెరుగుతోంది. ఊతప్ప దీనిపై మాట్లాడుతూ, "పాకిస్తాన్ చాలా అనూహ్యమైన జట్టు. కానీ వారికన్నా భారత క్రికెట్ జట్టు బలంగా ఉంది. మన జట్టుకు బుమ్రా లేకపోయినా, పాకిస్తాన్‌ను ఓడించే శక్తి మనకు ఉంది" అని విశ్వాసం వ్యక్తం చేశాడు. భారత జట్టు యువ తరం క్రికెటర్లు శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లపై ఊతప్ప విశేషమైన నమ్మకం వ్యక్తం చేశాడు. "ఈ ప్లేయర్లే భారత బ్యాటింగ్‌ను ముందుకు తీసుకెళతారు. హార్దిక్, జడేజా, అక్షర్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు" అని పేర్కొన్నాడు. అంతే కాకుండా, భారత జట్టు విజయ కర్తగా అర్ష్‌దీప్ నిలుస్తాడని ఉతప్ప అభిప్రాయపడ్డాడు. "అర్ష్‌దీప్ మనకు ట్రంప్ కార్డ్ అవుతాడు. ఈ టోర్నమెంట్‌ను భారత్ గెలుస్తుందనే నమ్మకం నాకు ఉంది" అని ఉతప్ప స్పష్టం చేశాడు. ఒక్క మాటలో చెప్పాలంటే, విరాట్ కోహ్లీ ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో తన బెస్ట్ ప్రదర్శన ఇచ్చే అవకాశముందని, భారత జట్టు మరింత శక్తివంతంగా మారిందని, రోహిత్-కోహ్లీ తుది ఐసిసి టోర్నమెంట్ కావొచ్చన్న ఊహాగానాల మధ్య, టోర్నమెంట్ మొత్తం ఉత్కంఠగా సాగనుందన్నది స్పష్టమైంది.

## భారత జట్టు కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ అవుతాడు

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

గత కొద్ది కాలంగా టీమిండియా కెప్టెన్సీపై చర్చలు ఊపందుకున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుంటాడని, కొత్త కెప్టెన్ వేట మొదలైందంటూ వార్తలు జోరుగా ప్రచారం సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కెప్టెన్ గా శుభ్ మన్ గిల్, జస్ప్రిత్ బుమ్రా పేర్లు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. అయితే తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. భారత జట్టు కొత్త కెప్టెన్ అతడేనంటూ మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంకా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ భవితవ్యం గురించి కూడా మాట్లాడాడు. ఏం అన్నాడంటే?మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప తరచుగా వివాదస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడన్న సంగతి తెలిసిందే. భారత క్రికెట్ గురించి మాట్లాడుతూ తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తుంటాడు. అయితే తాజాగా.. గత కొంత కాలంగా చర్చ జరుగుతోన్న టీమిండియా కొత్త కెప్టెన్సీ గురించి మాట్లాడాడు. భారత జట్టు కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ అవుతాడని అన్నాడు. "నాకు తెలిసి శ్రేయస్ అయ్యరే టీమిండియా నెక్ట్స్ కెప్టెన్" అని అన్నాడు.నాకు తెలిసి ఇదే కోహ్లీ, రోహిత్ కు లాస్ట్ టోర్నమెంట్ అని అనుకుంటున్నాను. ఒకవేళ ఇదే చివరిది కాకుండా పోవచ్చు. కానీ కోహ్లీ, రోహిత్ కలిసి ఆడేది మాత్రం ఇదే చివరిది అవుతుందని అనుకుంటున్నాను. కాబట్టి జట్టులోని ప్రతిఒక్కరూ దీన్ని పరిగణలోకి తీసుకుని ఆడాలని భావిస్తున్నాను. ఇక విరాట్ కోహ్లీ ఈ ఏడాది భారీగా పరుగులు చేస్తాడని ఆశిస్తున్నాను. ఇక్కడ నుంచే (ఛాంపియన్స్ ట్రోఫీ) ఆ పనిని ప్రారంభిస్తాడని నేను అనుకుంటున్నాను. విరాట్ చాలా త్వరగా ఫామ్ ను అందుకుంటాడు." అని చెప్పుకొచ్చాడు.



## అక్షర్ హ్యాట్రిక్ ఛాన్స్‌ను నేలపాలు చేసిన రోహిత్



దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో ఆసక్తికరమైన ఘటన జరిగింది. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ హ్యాట్రిక్ వికెట్ ఛాన్స్ కోల్పోయాడు. సునాయాసమైన క్యాచ్‌ను రోహిత్ విడిచిపెట్టడంతో హ్యాట్రిక్ ఛాన్స్ మిస్ అయిపోయింది. క్యాచ్ నేలపాలు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మ నేలపై బలంగా కొడుతూ తన ఆగ్రహాన్ని చూపించాడు. ఫస్ట్ స్లిప్‌లో ఉన్న రోహిత్ ఈజీ క్యాచ్‌ను వదిలేశారు. తర్వాత నిరాశతో మూడు లేదా నాలుగు సార్లు నేలను కొడుతూ కనిపించాడు. ముఖ్యంగా ఈ క్యాచ్‌ను పట్టి ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయుడిగా అక్షర్ పటేల్ నిలిచేవాడు. కానీ రోహిత్ ఆ ఛాన్స్ మిస్ చేశాడు. తొమ్మిదవ ఓవర్‌లో అక్షర్ వరుస బంతుల్లో తంజిద్ హసన్, ముష్ఫికర్ రహీమ్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన జాకిర్ అలీని అవుట్ చేసేందుకు అక్షర్ ఫ్లైట్ డెలివరీ వేశాడు. అనుకున్నట్టుగానే ఆ బాల్ అలీ బ్యాట్ అవుట్‌సైడ్ ఎడ్జ్ తాకి నేరుగా రోహిత్ శర్మ చేతుల్లోకి వెళ్లింది. కానీ ఆ క్యాచ్ పట్టడంతో రోహిత్ విఫలమయ్యాడు. భారత కెప్టెన్ రోహిత్ తీవ్ర నిరాశతో తన చేతిని నేలపై బలంగా కొడుతూ బాధపడ్డాడు. తర్వాత అక్షర్ పటేల్‌కు క్షమాపణ చెప్పాడు. మరోవైపు ఈ మ్యాచ్‌లో కొందరు ఫీల్డింగ్ అదరగొడుతుంటే మరికొందరు క్యాచ్‌లు పట్టకపోవడంపై కూడా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ బౌలర్ల ఆరంభం బాగుందని కానీ ఫీల్డర్ల తప్పులతో బంగ్లాదేశ్ స్కోరు వంద దాటిందని అంటున్నారు. పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ కీలకమైన ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్ ఆ జట్టును కష్టాల నుంచి బయటపడేశారు. ఇద్దరు చెరో అర్ధ సెంచరీలు నమోదు చేసుకున్నారు. జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌తో ఆడించింది భారత్ ఫీల్డర్లేనని నెటిజన్లు విమర్శిస్తున్నారు. టీమిండియా ఫీల్డింగ్ చాలా సాధారణంగా ఉందని అంటున్నారు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో స్లిప్‌లో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ ఒక క్యాచ్‌ను జారవిడిచాడు. తర్వాత హార్దిక్ పాండ్యా కూడా మిడ్-ఆఫ్‌లో ఒక క్యాచ్ డ్రాప్ చేశాడు. తద్వారా జాకర్ అలీ, తోహిద్ హ్రిడోయ్‌కు లైఫ్ ఇచ్చి వారితో భారీ స్కోరు చేయించారని మండిపడుతున్నారు. కెఎల్ రాహుల్ స్టంపింగ్ చాలా ఆలస్యంగా చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. దీని కారణంగానే రవీంద్ర జడేజా బౌలింగ్‌లో జాకర్ అలీ లైఫ్‌లైన్ అందుకున్నాడు.

## గుండెపోటుతో సాత్విక్ సాయిరాజ్ తండ్రి హఠాన్మరణం

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ తండ్రి రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కాశీవిశ్వనాథ్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పీడీగా, ప్రధానోపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం అమలాపురం ఆఫీసర్స్ క్లబ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కన్వీనర్‌గా ఉన్నారు. కాశీ విశ్వనాథ్ భార్య రంగనాయకి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. తన కలను తన కుమారుని ద్వారా సాకారే చేసుకున్నారు కాశీ విశ్వనాథ్. ఈ క్రమంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. అయినా సరే దృఢ నిశ్చయంతో సాత్విక్ సాయిరాజ్‌ను బ్యాడ్మింటన్ క్రీడవైపు విజయవంతంగా నడిపించారు. సాత్విక్ సాయిరాజ్‌లో తండ్రి పాత్ర అనిర్వచనీయం. కాశీవిశ్వనాథ్‌కు ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు అమెరికాలో ఉంటున్నారు. రెండో కుమారుడు సాత్విక్‌సాయిరాజ్ బ్యాడింటన్ క్రీడాకారుడు. తమ కుమారుడు అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ప్లేయర్ అయినప్పటికీ ఏమాత్రం గర్వం లేకుండా అందరితో సరదాగా గడిపే స్వభావం కాశీ విశ్వనాథ్‌ది.

## చరిత్ర సృష్టించిన మహమ్మద్ షమీ..

### జహీర్ ఖాన్ రికార్డ్ బద్దలు!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ పరిమిత ఓవర్ల టోర్నీల్లో అత్యధిక వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంతేకాకుండా వన్డేల్లో అత్యంత వేగంగా 200 వికెట్ల మైలురాయి అందుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. బంతులపరంగా ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో దుబాయ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో జాకెర్ అలీని క్యాచ్ ఔట్ చేయడం ద్వారా మహమ్మద్ షమీ 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 104 వన్డేల్లో మహమ్మద్ షమీ 200 వికెట్లను తీయగా.. మిచెల్ స్టార్క్ 102 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్(107 మ్యాచ్‌లు), బ్రెట్‌లీ(112), అలన్ డోనాల్డ్(117) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. బంతుల పరంగా మాత్రం మహమ్మద్ షమీనే అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించాడు.అతను 5126 బంతులు వేసి 200 వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ 5240 బాల్స్‌లో ఈ ఫీట్ సాధించాడు. సక్లెయిన్ ముష్తాక్(5451), బ్రెట్ లీ(5640), ట్రెంట్ బౌల్ట్(5783), వకార్ యూనిస్(5883) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఐసీసీ వైట్‌బాల్ టోర్నీల్లో మహమ్మద్ షమీ 72 వికెట్లతో టాప్ ఇండియన్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను జహీర్ ఖాన్ రికార్డ్‌ను అధిగమించాడు. 18 వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసిన షమీ.. 14 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న షమీ 3 వికెట్లు తీసి మొత్తం 33 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. జహీర్ ఖాన్ 44 ఐసీసీ టోర్నీ మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా(68 వికెట్లు), రవీంద్ర జడేజా(65), రవిచంద్రన్ అశ్విన్(59) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.



## అప్పటికీ ఇప్పటికీ ఆట గురించి తపిస్తూనే ఉన్నాను

### కెరీర్, భవిష్యత్తు గురించి ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు

అంతర్జాతీయ, భారత క్రికెట్‌లో విజయవంతమైన కెప్టెన్లు చాలా మంది ఉన్నారు. కానీ అందరికంటే సక్సెస్?ఫుల్ కెప్టెన్ అంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఎంఎస్ ధోనీ. ఆఖరి ఓవర్లలో ఫినిషింగ్ నాక్?లు ఆడటమే కాదు, కెప్టెన్?గా జట్టుకు విజయాలను అందించడంలోనూ ఈయన దిట్టే. తన కెప్టెన్సీలోనే టీమ్?ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లను గెలుచుకుంది. 2007లో టీ20 ప్రపంచకప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని మిస్టర్ కూల్ సారథ్యంలోనే భారత్ ముద్దాడింది.ఆరేళ్ల క్రితం ధోనీ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్?లో చెన్నై తరపున ఆడుతున్నాడు. తాజాగా ఒక యాప్ లాంఛ్ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ తన కెరీర్, భవిష్యత్తు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆట నుంచి దూరమై ఆరేళ్లు గడిచినప్పటికీ, తాను ఇంకా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు. స్కూల్ రోజుల్లో ఎలాగైతే ఆటను ఎంజాయ్ చేశానో, ప్రస్తుతం కూడా అలాగే గేమ్?ను ఆస్వాదిస్తున్నట్లు పేర్కొన్నాడు. "నా చిన్నప్పుడు మధ్యాహ్నం 4గంటలకు స్పోర్ట్స్ బ్రేక్ ఉండేది. అప్పుడు మేము క్రికెట్ ఆడటానికి వెళ్లేవాళ్లం. కానీ వాతావరణం అనుకూలించకపోతే ఫుట్ బాల్ ఆడేవాళ్లం. చిన్నప్పుడు ఆట కోసం ఎంత తపించేవాడినో, ఇప్పుడు కూడా అంతే ఇంటెన్సిటీ ఉంది. " అని ఎంఎస్ ధోనీ వ్యాఖ్యానించాడు. దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు యంగ్ ప్లేయర్స్ ఫోకస్ సరిగ్గా ఉండాలని టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అభిప్రాయపడ్డారు. తమ ప్రాధాన్యత ఏదో గుర్తించాలని యంగ్ ప్లేయర్స్ కు సూచించాడు. "నేను క్రికెట్ పై పూర్తిగా ఫోకస్ పెట్టాను. నాకు మరేదీ ముఖ్యం కాదు. ఒక ఆటగాడిగా నాకు భారత జట్టు తరపున మంచి ప్రదర్శన ఇవ్వాలనే ఉండేది. ఎందుకంటే దేశం తరపున ఆడే అవకాశం అందరికీ రాదు. దేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, ఎంతో ఒత్తిడి ఉంటుంది. ప్రతి మ్యాచ్ లోనూ నానుంచి బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నించాను." అని ధోనీ తెలిపాడు.

## శుభారంభం చేయలేకపోయిన పాకిస్థాన్

### ఇంకా సజీవంగానే పాకిస్థాన్‌కు సెమీస్ అవకాశాలు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్థాన్ శుభారంభం చేయలేకపోయింది. న్యూజిలాండ్‌తో బుధవారం కరాచీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన పాకిస్థాన్ 60 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 29 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్.. అనూహ్య పరాజయంతో తమ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ ఘోర పరాజయం పాకిస్థాన్ సెమీస్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చింది. అయితే ఈ మ్యాచ్‌లో ఓడినా.. పాకిస్థాన్‌కు సెమీస్ అవకాశాలు సజీవంగానే ఉన్నాయి.గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో భారత్, బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 23(ఆదివారం)న భారత్‌తో దుబాయ్ వేదికగా హైఓల్టేజ్ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో చివరి లీగ్ మ్యాచ్‌లో తలపడనుంది. పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే ఈ రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అంతేకాకుండా భారత్, బంగ్లాదేశ్ జట్లు రెండేసి మ్యాచ్‌లు ఓడిపోవాలి. అప్పుడే పాకిస్థాన్ 4 పాయింట్స్‌తో గ్రూప్-ఏ టాప్-2లో చోటు దక్కించుకుంటుంది. ఒకవేళ భారత్, న్యూజిలాండ్ ఒక్కో మ్యాచ్‌లో ఓడి నాలుగు పాయింట్స్ సాధిస్తే రన్‌రేట్ కీలకం అవుతోంది.మెరుగైన రన్‌రేట్ ఉన్న జట్లకు సెమీస్ బెర్త్ దక్కుతుంది. అయితే తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓడిన పాకిస్థాన్ రన్‌రేట్ నెగటీవ్‌గా మారింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు సాధిస్తేనే పాకిస్థాన్ రన్‌రేట్ మెరుగవుతోంది. అలా కాకుండా ఒక్క మ్యాచ్ ఓడినా పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. భారత్‌తో జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలవడం కష్టమే. ఈ మ్యాచ్ ఇరు జట్లకు నాకౌట్‌గా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగులు చేసింది. విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) సెంచరీలతో రాణించారు. గ్లేన్ ఫిలిఫ్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీ నమోదు చేశాడు.

# విశ్వేజి



# నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా?

## ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..తుర్రున గుర్రు పెడతారు!




పసుపు పాలు, దీనిని "గోల్డెన్ మిల్క్" అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. %ూశ్రీంశీ =ఘుං% నరకం అనుభవించా ..సంచలన విషయాలు బయటపెట్టిన సమంత జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపు పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది: పసుపు పాలు మెదడులో డోపమైన్ , సెరోటోనిన్ స్థాయిలను పెంచుతాయి, ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడానికి , ఆందోళనను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది జ్ఞాపకశక్తిని , అభిజ్ఞా పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి మరియు చర్మంపై ముడతలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు పాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. %ూశీషవతీవస దీఎ% గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: పసుపు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో , రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పసుపు పాలు రక్త నాళాల పనితీరును మెరుగుపరచడంలో , గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు పసుపులోని కర్కుమిన్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించగలదని సూచిస్తున్నాయి. అయితే, ఈ అంశంపై మరింత పరిశోధన అవసరం. "కిడ్నీలు సేఫ్‌గా ఉండాలంటే.. ఈ ఆయుర్వేద ఆకు తినాల్సిందే!" పసుపు పాలు తయారు చేయడం సులభం , రుచికరమైనది. మీరు దీన్ని వివిధ రకాల పాలు , సుగంధ ద్రవ్యాలతో తయారు చేసుకోవచ్చు. ఉత్తమ ఫలితాల కోసం, సేంద్రీయ పసుపు , తాజా పదార్థాలను ఉపయోగించడం మంచిది. పసుపు పాలు సాధారణంగా సురక్షితమైనవి, అయితే మీరు ఏదైనా మందులు తీసుకుంటుంటే లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే, దానిని క్రమం తప్పకుండా తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# అందాన్ని కాపాడుకుందాం!

వేసవి మొదలైంది. మండే ఎండ.. ముఖ సౌందర్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా.. చర్మానికి, జుట్టుకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుంది. అయితే, అందాన్ని కాపాడుకోవడానికి బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదనీ, ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకుంటే చాలని అంటున్నారు బ్యూటీషియన్లు. వేసవిలో శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. నీటిని ఎక్కువగా కోల్పోతుంది. ఫలితంగా.. చర్మం, జుట్టు నిర్జీవంగా మారుతాయి. పొడి చర్మం, చుండ్రు వంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇలా కాకుండా ఉండాలంటే.. తగినన్ని నీళ్లు తాగాలి. అప్పుడే చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపుతుంది. జుట్టుకూ మేలుచేస్తుంది. ఎండలు, దాహం నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్‌ను ఎక్కువగా ఆశ్రయిస్తుంటారు. అంతేకాకుండా, చక్కెర కలిపిన ద్రవాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ.. రక్తంలో చక్కెర స్థాయులను పెంచేవే! ఫలితంగా, చర్మంపై ముడతలు ఏర్పడతాయి. అధిక చక్కెర.. జుట్టుకు చేటు చేస్తుంది. వెంట్రుకలను బలహీన పరుస్తుంది. చివరికి.. జుట్టు రాలే సమస్యను పెంచుతుంది. కాబట్టి.. వేసవిలో చక్కెరకు ఎంతదూరం ఉంటే.. అందానికి అంతమంచిది. వేసవిలో చెమట రూపంలో శరీరం అధిక మొత్తంలో సోడియం కోల్పోతుందని కొందరు ఉప్పును ఎక్కువగా తీసుకుంటారు. ఇలా చేయడం.. ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదు. చర్మానికి, జుట్టుకు కూడా హానికరమే. ఇక జంక్ ఫుడ్ కూడా జుట్టుకు, చర్మానికి నష్టం చేకూరుస్తుంది. ఇందులో ఉండే అధిక క్యాలరీలు, చక్కెరలు, సంతృప్త కొవ్వులు.. ముఖ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్ రావడానికి కారణం అవుతాయి. జుట్టునూ బలహీనపరుస్తాయి. కాఫీ, టీలాంటి కెఫిన్ ఉన్న పానీయాలు తీసుకున్నా.. చర్మం డీహైడ్రేట్ అవుతుంది. విటమిన్లు, ఖనిజాలు లోపిస్తే.. జుట్టు, చర్మానికి ముప్పు వాటిల్లుతుంది. చర్మంపై దద్దుర్లు ఏర్పడటంతోపాటు జుట్టు సహజత్వాన్ని కోల్పోతుంది. మానసిక, శారీరక ఒత్తిడి కూడా.. జుట్టు, చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యోగా, ధ్యానంతో ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పని వ్యాయామం.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

# అల్సర్లతో అల్లాడుతున్నారా? ఫస్ట్ ఏం తినాలో తినకూడదో తెలుసుకోండి.!



అల్సర్లు అన్నవాహిక, కడుపు లేదా చిన్న ప్రేగు యొక్క లోపలి పొరలో ఏర్పడే పుండ్లు. ఇవి సాధారణంగా హెలికోబాక్టర్ పైలోరి అనే బ్యాక్టీరియా వల్ల లేదా నాన్-స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని మందుల వాడకం వల్ల వస్తాయి. అల్సర్ల చికిత్సలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు అల్సర్లను నయం చేయడానికి, నొప్పిని తగ్గించడానికి , పరిస్థితిని మరింత దిగజార్చకుండా నిరోధించడానికి సహాయపడతాయి. తేలికగా జీర్ణమయ్యే ఆహారం: సులభంగా జీర్ణమయ్యే ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఉడికించిన కూరగాయలు, మెత్తని అన్నం, అరటిపండ్లు , యాపిల్ సాస్ వంటి ఆహారాలు కడుపుపై ఒత్తిడిని తగ్గించి, జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. వేయించిన , జిడ్డుగల ఆహారాలకు దూరంగా ఉండాలి, ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి . అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఆహారాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా అల్సర్ల నుండి ఉపశమనం లభిస్తుంది. చికెన్ ప్రియులకు ఏపీ సర్కార్ మరో గుడ్ న్యూస్- కీలక ప్రకటన..! విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం: విటమిన్ ఎ కణాల పునరుత్పత్తికి మరియు శోథ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. క్యారెట్లు, బచ్చలికూర , చిలగడదుంపలు వంటి ఆహారాలలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ అల్సర్లను నయం చేయడానికి మరియు కడుపు యొక్క లైనింగ్‌ను రక్షించడానికి సహాయపడుతుంది. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి సహాయపడతాయి. పెరుగు , పులియబెట్టిన ఆహారాలలో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. నీరు - ఇతర ద్రవాలు: తగినంత నీరు త్రాగటం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. మూలికా టీలు, కొబ్బరి నీరు వంటి ఇతర ద్రవాలు కూడా అల్సర్లకు ఉపశమనం కలిగిస్తాయి. కార్బోనేటేడ్ పానీయాలు కడుపులో గ్యాస్‌ను పెంచుతాయి. అల్సర్లను మరింత అసౌకర్యంగా చేస్తాయి. సోడా, ఇతర కార్బోనేటేడ్ డ్రింక్స్‌ను నివారించాలి. కారంగా ఉండే ఆహారాలు అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి . నొప్పిని పెంచుతాయి. మిరపకాయలు, కారం, ఇతర స్పైసీ మసాలా దినుసులకు దూరంగా ఉండాలి. తీసుకోకూడని ఆహారాలు: సిట్రస్ పండ్లు, టమోటాలు వంటి పుల్లని ఆహారాలు కడుపులో ఆమ్లతను పెంచుతాయి . అల్సర్లను మరింత బాధాకరంగా చేస్తాయి. కెఫిన్ , ఆల్కహాల్ కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతాయి. అల్సర్లను నయం చేయకుండా నిరోధిస్తాయి. కాఫీ, టీ , ఆల్కహాల్‌ను నివారించాలి. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉప్పు, చక్కెర, కొవ్వు అధికంగా ఉంటాయి, ఇవి అల్సర్లను మరింత తీవ్రతరం చేస్తాయి. ఫాస్ట్ ఫుడ్, ప్యాక్ చేసిన స్నాక్స్‌కు దూరంగా ఉండాలి.

# మార్కెట్

## బీమా-ఏఎస్‌బీఏ

### ప్రీమియం చెల్లింపుల కోసం పాలసీదారులకు సరికొత్త సదుపాయం

### పరిచయం చేసిన ఐఆర్డీఏఐ-వచ్చే నెల 1 నుంచి అందుబాటులోకి

న్యూఢిల్లీ : బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ.. పాలసీదారుల కోసం బీమా-ఏఎస్‌బీఏ (అప్లికేషన్స్ సపోర్టెడ్ బై బ్లాక్డ్ అమౌంట్) పేరిట ఓ సరికొత్త ప్రీమియంల చెల్లింపు విధానాన్ని పరిచయం చేసింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీమియం చెల్లింపు కోసం పాలసీదారులు తమ బ్యాంక్ ఖాతాల్లో సరిపడా నిధులను నిలుపుదల చేయడానికి ఇది దోహదపడుతుందని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ) తెలిపింది. జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రీమియం చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడమే దీని ఉద్దేశమని పేర్కొన్నది. కాగా, మార్చి 1 నుంచి బీమా-ఏఎస్‌బీఏ సౌకర్యం అందుబాటులోకి రానున్నది. దీన్ని అమలు చేయాలని బీమా సంస్థలకు ఐఆర్డీఏఐ తాజాగా స్పష్టం చేసింది. నిజానికి ఏఎస్‌బీఏ లేదా యూపీఐ ద్వారా ఖాతాల్లో నగదు నిలుపుదల సదుపాయాన్ని స్టాక్ మార్కెట్లలో రిటైల్ ఇన్వెస్టర్లు ఎప్పట్నుంచో విరివిగా వాడుతున్నారు.




# మరిన్ని గమ్యస్థానాలకు విమానాలు..

లుఫ్తాన్స గ్రూప్‌తో కోడ్‌షేరింగ్‌ను విస్తరిస్తున్నట్లు ప్రకటించిన ఎయిర్ ఇండియా..!

లుఫ్తాన్స గ్రూప్‌తో కోడ్‌షేర్ భాగస్వామ్యాన్ని విస్తరిస్తున్నట్లు విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా గురువారం ప్రకటించింది. భారత్‌లోని 12 నగరాలు, యూరప్‌లోని 26 నగరాల్లోని 60 అదనపు మార్గాల్లో సేవలు అందించనున్నది. ఈ విస్తరణలో భాగంగా ఇండియా ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్‌తో కొత్త కోడ్‌షేర్ ఒప్పందంపై సంతకాలు చేశామని.. లుఫ్తాన్స, స్విస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ తో ప్రస్తుత కోడ్‌షేర్ ఒప్పందాలను విస్తరించిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ప్రస్తుతం కస్టమర్లకు యూరప్‌లోని గేట్‌వేలు (ఫ్రాంక్‌ఫర్ట్, వియన్నా, జ్యూరిచ్) కాకుండా యూరప్‌లోని మొత్తం 26 గమ్యస్థానాలకు, యూఎస్‌లోని మూడు గమ్యస్థానాలకు సేవలు అందించనున్నట్లు పేర్కొంది. తొలిసారిగా ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్‌తో సహా లుఫ్తాన్స గ్రూప్ ఎయిర్‌లైన్స్ నిర్వహించే కొన్ని సేవలకు '%ూ×%' హోదా కోడ్ ఇచ్చింది. ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స గ్రూప్‌లోని మూడు విమానయాన సంస్థలు స్టార్ అలయన్స్‌లో ఉన్నాయి. తాజా ఒప్పందాల నేపథ్యంలో ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స, స్విస్ మధ్య మొత్తం కోడ్‌షేర్ మార్గాల సంఖ్య 55 నుంచి దాదాపు వందకు పెరుగుతుందని ప్రకటనలో పేర్కొంది. అదనంగా ఎయిర్ ఇండియా, ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్ మధ్య కొత్త ఒప్పందం 26 కోడ్‌షేర్ మార్గాలను జోడించింది. ఎయిర్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ నిపున్ అగర్వాల్ మాట్లాడుతూ.. తాము దీర్ఘకాల సంబంధాన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్తున్నామని.. కొత్త భాగస్వామ్యం తమ కస్టమర్‌లకు మరిన్ని గమ్యస్థానాలకు యాక్సెస్‌ను, లుఫ్తాన్స గ్రూప్ ఎయిర్‌లైన్స్‌లో యూరప్ అంతటా ప్రయాణించడంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అదనంగా భారత్, జర్మనీ, స్విట్జర్లాండ్ మధ్య ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స గ్రూప్ ప్రస్తుత విమానాలు కూడా విస్తరించిన కోడ్‌షేర్ భాగస్వామ్యంలో కవర్ అవుతాయని ఎయిర్‌లైన్ చెప్పింది. లుఫ్తాన్స గ్రూప్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డైటర్ వ్రాంక్స్




మాట్లాడుతూ తమ సహకారాన్ని విస్తరించడం ద్వారా యూరప్, భారతదేశం మధ్య ప్రయాణ సౌకర్యాన్ని విస్తరిస్తామన్నారు.

# కొనసాగుతున్న మార్కెట్ల పతనం..

## వరుసగా మూడురోజు నష్టాల్లోనే మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. వరుసగా మూడోరోజు మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్నది. ఫలితంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,672.84 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,794.15 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 75,463.01 పాయింట్లకు పతనమైంది. చివరకు 203.22 పాయింట్ల నష్టంతో 75,735.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.75 పాయింట్లు తగ్గి.. 22,913.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా కన్స్యూమర్ నష్టాలను చవిచూశాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, మీడియా, పవర్, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు, బ్యాంక్ ఇండెక్స్ 0.5శాతం వరకు పతనమయ్యాయి. నాట్కో ఫార్మా, కిర్లోస్కర్ ఆయిల్, ఐటీసీ, కజారియా సిరామిక్, సెరా శానిటరీ, బిర్లాసాఫ్ట్, గ్రైండ్‌వెల్ నార్టన్‌తో సహా 150కి పైగా స్టాక్‌లు బీఎస్ఇలో 52 వారాల కనిష్ఠానికి చేరుకున్నాయి.




# మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

**కేంద్రం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లాం**

**ధరలు పడిపోవడంతోనే రైతులకు నష్టం**

**ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**



న్యూఢిల్లీ : మిర్చి రైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు జల్‌జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను సరిగా ఉపయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్‌జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో.. రైతులు నష్టపోతున్నారని ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శిని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలని వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు చురకలంటించారు. వైఎస్ జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ గుంటూరు వెళ్లారని గుర్తు చేశారు. ఈసీ ఆదేశాలను కూడా జగన్ పట్టించుకోలేదని చెప్పారు. కోడ్ ఉల్లంఘించి.. జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని చెప్పారు. కోడ్ ఉన్నందున రావడానికి వీల్లేదని పోలీసులు సైతం ఆయనకు తెలిపారన్నారు. రావొద్దని ముందే చెప్పినా మిర్చి యార్డుకు వెళ్లి.. తనకు భద్రత కల్పించ లేదని వైఎస్ జగన్ అంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల సంఘం కంటే.. వైఎస్ జగన్ గొప్పవారు కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

**అందుకే అభ్యర్థులను పోటీలో పెట్టలేదు: శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినిలబెట్టకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపీకి మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. తాము బీఆర్ఎస్ తో ఎలా నడుస్తామన్నారు. బీజేపి, బీఆర్ఎస్ లు కలిసి నడుస్తున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఎన్నికలలో ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు.. బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు మంత్రి శ్రీధర్ బాబు. కాంగ్రెస్ గ్రాఫ్ ఎక్కడా పడిపోలేదు... ఐదేండ్లు తమ ప్రభుత్వానికి ఢోకాలేదన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నామని చెప్పారు. వామన్ రావు దంపతుల హత్యకేసు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందన్నారు.హత్య రాజకీయాలను క్షమించేది లేదని.. భూపాలపల్లి హత్య విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఖచ్చితంగా తప్పు చేసినవారికి శిక్ష పడుతుందన్నారు. నరేందర్ రెడ్డిపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు శ్రీధర్ బాబు. నరేందర్ రెడ్డి ఎన్నిక కాదు ఇది....కాంగ్రెస్ పార్టీ ఎన్నిక అని అన్నారు. 317 జీవో బీఆర్ఎస్ తీసుకొస్తే బీజేపి మద్దతు తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 317 జీవో ద్వారా అన్యాయం జరిగిన వారికి వెసులుబాటు కల్పించామన్నారు. 317 జీవో గురించి మాట్లాడే హక్కు బండి సంజయ్ కి లేదన్నారు.

## జగన్ అరాచక పాలనలో శాంతిభద్రతలు మృగ్యం

**ఐదేళ్లపాటు విధ్వంస సాలన సాగించిన జగన్**

**మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు**

రాజమండ్రి : ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో కక్షలు, కార్పణ్యాలు, కూల్చివేతలు విధ్వంసాలతోనే పాలన సాగిందని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కి వెళ్లిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం తూర్పు గోదావరి జిల్లా కూటమి నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ... జగన్ పాలనలో అభివృద్ధి పూర్తిగా అడుగంటి పోయిందని.. రైతు సంక్షేమం కోసం చేసింది శూన్యమని మండిపడ్డారు. వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని చెప్పారు. పంటలకు ఇన్స్యూరెన్స్ చేయించాలని కూడా జగన్‌కు తెలియదని విమర్శించారు. నిన్న గుంటూరు మిర్చి యార్డులో రైతుల కష్టసుఖాలు అంటూ వారిపై దండయాత్ర చేసినట్లుగా ఉందని ఆక్షేపించారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి, అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని రంగాలను, అన్ని వర్గాల ప్రజలను అణగదొక్కారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు పరదాల చాటున దాక్కొన్న జగన్, పదవి కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి రావడం విడ్డూరంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఉద్ఘాటించారు. ఇచ్చిన హామీలు క్రమక్రమంగా అమలు చేస్తూ, జగన్ చేసిన పాపాలు ప్రక్షాళన చేస్తూ కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని చెప్పారు. సామాజిక పింఛన్లు రూ.3000 నుంచి రూ.4000 కు పెంచి ఇస్తున్నామని అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఈ విషయమై వడి వడి అడుగులు పడుతున్నాయన్నారు. పారిశ్రామికీకరణను విస్తృతం చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు శాయశక్తుల కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అతుకుల బొంతగా అధ్వానస్థితికి చేరిన ఆంధ్ర రాష్ట్ర రోడ్లను, ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అనతి కాలంలోనే మరమ్మతులు చేసి చూపించిందని చెప్పారు. గత ఐదేళ్లు ఉదయం సాక్షి పేపర్ కంటే ముందే పోలీసులు తమ ఇళ్లకు వచ్చి కేసులు పెట్టి వేధించారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

**ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం**

**టిబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్**

విజయవాడ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్స్ తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

**కలసి పోరాడుదామని భట్టి పిలుపు**

తిరువనంతపురం : యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్సిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

## ఎసిబికి చిక్కిన సహకార శాఖ మేనేజర్

హైదరాబాద్ : అవినీతి నిరోధక శాఖ వలకు ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ బి.ఆనంద్ కుమార్ చిక్కారు. గుత్తేదారుకు బిల్లు చెల్లించేందుకు ఆనంద్‌కుమార్ రూ.1.33లక్షలు డిమాండ్ చేశారు. వివిధ నిర్మాణ పనులు చేసినందుకు గుత్తేదారుకు రూ.33,32,350లు మంజూరయ్యాయి. అయితే, బిల్లు చెల్లించడానికి ఆనంద్ కుమార్ రూ.1.33 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గుత్తేదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రూ.లక్ష లంచం ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఆనంద్ కుమార్‌ను అరెస్టు చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కెసిఆర్

**దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం**

**మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రె అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడాని కి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పారని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

## వివేకా పిఎ ఫిర్యాదుపై పోలీసుల విచారణ

కడప : మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల విచారణ ముగిసింది. వివేకా హత్య కేసులో వైకాపా నాయకుల పేర్లు చెప్పాలని సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ కొట్టారని, ఆయన చెప్పినట్లు వినాలని వివేకా కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి తమను బెదిరించారని కృష్ణారెడ్డి 2022లో పులివెందుల కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో పోలీసులు అప్పట్లో వారి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన పులివెందుల పోలీసులు తప్పుడు ఫిర్యాదుగా తేల్చారు. పోలీసులు ఇచ్చిన నివేదికను మేజిస్ట్రేట్ పరిశీలించనున్నారు. ఫిర్యాదు తప్పుగా నిర్ధరణ అయిందని తేలడంతో కృష్ణారెడ్డికి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో 23 మంది సాక్షులను విచారించామని డీఎస్పీ కోర్టుకు తెలిపారు. ఇదే కేసు విషయమై సునీత దంపతులు గురువారం పులివెందుల డీఎస్పీని కలిసి ఆరా తీశారు.

## కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు 2నెలలు పొడిగింపు

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ పక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

## స్కూల్ హెడ్‌మాస్టర్ గది ముందు పసుపు.. కుంకుమ నిమ్మకాయలు

**ఆందోళనకు గురైన విద్యార్థులు.. పోలీసులకు ఫిర్యాదు**

కరీంనగర్ : కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఎప్పటిలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే యథావిధిగా వచ్చారు. ఒక్కసారి స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి హెడ్ మాస్టర్ గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసి, ముగ్గు వేసిన దృశ్యం ఆ విద్యార్థుల్ని ఆందోళనకు గురిచేసింది. పక్కనే చెల్లాచెదురుగా పడి ఉన్న నిమ్మకాయలతో ఏం జరిగి ఉంటుందన్న విషయం ఆ పసి హృదయాలకు అర్థం కాలేదు. వెంటనే వారి గురువుల వద్దకు విషయాన్ని తీసుకెళ్లారు. అప్పుడప్పుడే బడికి చేరుకుంటున్న టీచర్లూ ఆ క్షుద్రపూజల ముగ్గులు చూసి అవాక్కయ్యారు. అసలు ఎవరు చేసుంటారు ఈ పని అన్నది ఇప్పుడు దుర్శేడ్ జెడ్పీ హైస్కూల్‌లో చర్చనీయాంశంగా మారింది. పిల్లలను ఎవరైనా టార్గెట్ చేసుకుని ఏవైనా క్షుద్ర ప్రయోగాలు చేసుంటారా లేక, బళ్లో గురువులంటే పడనివారి పనయ్యుంటుందా లేక, మధ్యాహ్నం మాత్రమే బిజీగా ఉంటూ రాత్రంతా కామ్‌గా ఉంటుందని ఈ బడిని తమ క్షుద్రపూజల కోసం ఎంచుకుని ఉంటారా.. ఇలా పలురకాల అనుమానాలకు ఆస్కారమిచ్చింది. స్కూల్ హెడ్మాస్టర్ స్థానిక కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ పని ఎవరు చేసి ఉంటారనే కోణంలో ఇప్పుడు విచారణ చేపట్టారు. కానీ, రేపట్నుంచీ పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రుల్లోనూ ఒకింత తెలియని ఆందోళనకు గురవుతన్నారు.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఈరాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి

నిజామాబాద్ : జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## కుత్బుల్లాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

హైదరాబాద్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ నుండి పద్మనగర్ రింగ్ రోడ్ మీదిగా సుచిత్ర వైపునకు వెళ్లే ప్రధాన దారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను కూల్చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, రమేష్ నేతృత్వంలో కూల్చివేతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కాలనీలకు అంతర్గతంగా వెళ్లే రహదారులను పూర్తిగా ఆయా దుకాణ సముదాయాలు, వ్యాపారస్తులు రోడ్డుపై ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు స్కూల్ బస్సులు ఇతర పెద్ద వాహనాలు ఈ దారుల గుండా రావాలంటే గగనంగా మారింది. అయితే స్థానికంగా కాలనీల వాసులు, వాహనదారులు చేస్తున్న ఫిర్యాదుల మేరకు కుత్బుల్లాపూర్ టౌన్ ఎ÷–లానింగ్ అధికారులు జేసీబీలు, ఇతర యంత్రాలతో ఫుట్ పాత్ ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. ప్రధానంగా చింతల్ బస్ స్టాప్ నుండి ఎల్లమ్మ గుడి టెంపుల్ వరకు ఈ ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించగా మిగిలిన ప్రాంతంలో త్వరలో తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.



## మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.



## అల్లు అర్జున్‌కు మరో ఘనత

ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో
ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.



## దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

### ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.





## ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

## పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా : కీర్తి కుల్హారి

పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులం దరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితలు ఎలా ఉంటా యో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com